అమలుజరపడము గురించి నిర్ణయము తీసుకొనకపోతే ఈనాడు ప్రజలు అనుభవిస్తున్న దారుణమైన పరిస్థితిని ఎదుర్కొనడము కష్టముగా వుంటుంది. ఎంతో మంది ప్రజలు అధికధరలను భరించలేక ఒక్కపూట తిని కాలము గడుపుతున్న వ్యవహారము ఎరుగనిదికాదు. ఇతర రాష్ట్రములతో పోలిస్తే ధరలు మన రాష్ట్రములో తక్కువగా వుండవచ్చును. అది సంతృప్తికరమైన పరిస్థితి కాదని మనవిచేస్తున్నాను. పూర్తికాకుండా మిగిలివున్న ప్రాజక్టులను కొద్ది సమయములో పూర్తిచేయడానికి కేంద్ర ప్రభుత్వము ఆర్థిక సహాయమును యివ్వడము చాల అవసరమని మనవిచేస్తున్నాను ఎన్ని లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేంద్రము తన అవసరాలకోసము తీసుకొనిపోతున్నదో ఆ మేర కయినా వడ్డీతో నిమిత్తము లేకుండా ఆర్థిక సహాయముచేసి ప్రాజక్టులను పూర్తి చేయడము చాల సమంజసము అమెరికానుంచో, మరొక దేశమునుంచో ఆహార పదార్థములను తెచ్చుకొనేదానికంటే ఆ డబ్బును జాతీయ ప్రాజక్టుల నిర్మాణానికి ఖర్చుపెడితే సంతృప్తికరమైన పరిస్థితిని కలుగచేయడానికి అవకాశము ఏర్పడుతుంది. వెనుకపడిన ప్రాంతాల వసతికోసము ఏర్పడిన షట్సూత్ర పథకము పూర్తిగా సంతృప్తిని యివ్వలేదు అనేక తాలూకాలు వెనుకపడినవి రీజినల్ కమిటీలో ఇమడలేదు. కనుక తిరిగి సర్వే చేయాలి గ్రామస్థాయిలో కూడ పరిగణనలోకి తీసుకొని ఎక్కడ నీటివసతి లేదో, వర్షాధారము తక్కువగా వుందో అలాంటి వాటిని వెనుకపడిన ప్రాంతాలుగా గుర్తింపుచేసి దాని ప్రకారము నిధులను వినియోగించడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. కృష్ణా జిల్లాలోని నూజివీడు తాలూకా వెనుకపడివుంది. అది చేరలేదు మైలవరం, కంకిపాడు సమితిలోని మెట్ట గ్రామాలు, అట్లాగే రాష్ట్రములో చాల వెనుకపడిన ప్రాంతాలు చేరలేదు వాటిని గురించి అంచనా కట్టవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను, ఆరోగ్య విషయములలో కూడ రాష్ట్ర ప్రభుత్వము చాల జాగ్రత్తగా చూడవలసిన అవసరము వుంది. కృష్ణా జిల్లాలో సరియైన ఆరోగ్య వసతులు లేవని చెప్పవలసివచ్చినందుకు చింతిస్తున్నాను. అన్ని హంగులు కలిగిన హాస్పిటల్ అక్కడ లేదు, ఈ అవసరాన్ని తీర్చడానికి కొన్ని సంవత్సరములకు పూర్వము 100 ఎకరాల భూమిని ప్రభుత్వము సేకరించినది. ఇందులో కొంత భూమి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు, మరి కొంత ఆయస్ ఐ. కి అమ్మడము జరిగింది. ఇంకా 65 ఎకరాలు ఖాళీగా వుంది. విజయవాడలో భాగమైన గుణదలలో వున్న ఈ 65 ఎకరాల భూమిని కేవలము పట్టణముయొక్కయే కాకుండా జిల్లా మొత్తము అవసరాలు తీరే విధంగా హాస్పిటల్ నిర్మించాలని ఆ జిల్లా లెజిస్లేటర్స్, సమితి ప్రసిడెంట్స్ ముఖ్యమంత్రిగారికి మెమోరాండము సమర్పించడము జరిగింది. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ ప్రతిపాదన కొత్తగా వచ్చినది కాదు, గతములో డిపార్టుమెంటు ఇలాంటి హాస్పిటల్ అవసరమని ప్రతిపాదించడం జరిగింది. దానిని తిరిగి గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడము జరిగింది పూర్వపు ముఖ్య మంత్రులందరి దృష్టిలోకి వెళ్ళినది కాని ఆళ ఆళగానే మిగిలి ఉంది ఆచరణ రూపమును ధరించలేదు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, అవసరాల దృష్ట్యా

అనేక రకాలైన హంగులు కల హాస్పిటల్‌ని విశాలమైన ఆఖరు భాగములో నిర్మించాలని రాష్ట్ర అవసరాలలో దీనిని ఒక భాగముగా పరిగణించాలని మనవి చేస్తూ నాకు ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) పెళ్ళకూరు రామచంద్రారెడ్డి (కొవ్వూరు).—అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నరుగారి ఉపన్యాసమునకు అభినందనలు చెప్పే తీర్మానమును హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను ఈ సంవత్సరం ఋతు వాతావరణము సరిగా లేదని ప్రభుత్వము అంగీకరించిన విషయము అందరికి తెలిసినదే కాని దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వము ఏమి చేస్తున్నది విపులీకరించలేదు వర్షా భావము వల్ల పశువుల మేత కొరత ఏర్పడిన విషయము అందరికి తెలిసినదే మెట్ట ప్రాంతాలలో పశువుల మేతకు సబ్సిడీ ఇచ్చి పశుగ్రాసమును సరఫరా చేయించ వలసినదిగా కోరుతున్నాను పేదలకు బియ్యము దొరకక నానా యిక్కట్లు పడుతున్నారు. నెల్లూరు జిల్లా కోవూరులోని ధర్మల్ స్టేషను వర్కర్స్ ముఖ్య మంత్రిగారికి, అధికారులకు, స్థానిక సభ్యుడైన నాకు వారికి రేషన్ షాప్స్ ద్వారా బియ్యము దొరకడము లేదని, రేషన్ షాప్ పెట్టించాలని వారు కోరిన విజ్ఞప్తి ముఖ్య మంత్రిగారు దయతో అంగీకరించవలసినదిగా కోరుతున్నాను. కోవూరు హెడ్ క్వార్టర్స్ మంచి నీటి పథకము గురించి దాదాపు 20 సంవత్సరములుగా ఆందోళన వున్న విషయం అందరికి తెలుసు మా జిల్లా లెజిస్లేటర్స్ అందరిని ఆగస్టులో సమావేశపరచి అక్కడ మంచి నీటి పథకాన్ని వెంటనే అమలుపరచవలసినదిగా చెప్పి ఉన్నారు. పోయిన సంవత్సరం బిందె నీరు 50 పైసలు వుంది. మహారాజులు కొనగలరు కాని పేద ప్రజలు బిందె 50 పైసలు పెట్టి ఎట్లా కొనగలరు? ఏప్రిల్ నెల లోగా ఈ స్కీమును పూర్తి చేసి నీటి కొరత లేకుండా చేస్తారని నమ్ముతున్నాను. లెవీ పుష్కలంగా వస్తున్నట్లు వారి ప్రసంగంలో చెప్పబడినది. చాల సంతోషము. పండినచోట లెవీ వసూలు చేయడము న్యాయము. పండనిచోట కూడ లెవీ వసూలు చేయడము చాల బాధకరమైన విషయం. తహశీల్దారుకు, కలెక్టరుకు అర్జీలు పెట్టుకొంటే వారు పోయి పండని ప్రాంతాలను చూసి వారికి రాయితీలు యివ్వవలసిన బాధ్యత వారిపైన వుంది. ఇక శాంతి భద్రతలు చాల బాగా వున్నవని శలవిచ్చారు. చాల సంతోషమైన విషయము. కోవూరు తాలూకాలోని ఎల్లాయపాలెం, మైత్కూరు, దామాయి గుంట, పద్మనాభుని పెత్తం, చలివేంద్రం, తలమంచి, బుచ్చిరెడ్డిపాలెం మొదలైన గ్రామాలలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టులు వీరవిహారము చేస్తున్నారు ఆ గ్రామాలలో వున్న కూలీలు పనులకు పోరు. అక్కడ ఇతర జిల్లాలనుంచి కూలీలను తెచ్చుకొని కోతలు కోయించుకొనడం అలవాటు కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి కూలీలను తీసుకువచ్చేటపుడు మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీవారు కర్రలతో బరిసెలతో వారిని ఎదిరించి పనులలోకి రానివ్వకుండా వుండడంవల్ల రైతులు చాల ఆందోళన పడుతున్నారు. కోతల సమయములో భూస్వాములకు రక్షణ కలుగ చేయవలసిన అవసరము ఎంతైనా వుంది. ఒక రోజు ఆలస్యమైతే పంట చేతికి రాదేమో అనే భయము వుంది. జయప్రకాశ్ నారాయణగారిని సపోర్ట్ చేస్తూ

పారలల్ గవర్నమెంటు పెడతామని అంటున్నారు కమ్యూనిస్టు పార్టీవారు మార్క్సిస్ట్స్ రైతులనుంచి వసూలు చేసిన లెవీని వారి పార్టీకి అప్పు ఇచ్చి రైతులకు కూలీలకు వున్న సామరస్యమును చెడగొడుతున్నారని మనవిచేస్తున్నాను. అక్కడ రక్షణ ఇవ్వవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను

11-50 a.m. శ్రీ వి. సత్యనారాయణ .—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.. .....

శ్రీ కె. వెంగళరావు :— వారు మీ గురించి కాదు చెబుతున్నది. వారు సి పి. యమ్. గురించి చెబుతున్నారు.

శ్రీ పి రామచంద్రారెడ్డి :—వారు పేరలల్ గవర్నమెంటు పెట్టాలని కదిరి తాలూకాలో, నెల్లూరు జిల్లాలో ఒక ఉద్యమాన్ని తేవటానికి ప్రయత్నిస్తున్నారు అందువల్ల రైతులకు రక్షణ యివ్వవలసిన అవసరం ఎంతైనా వుందని చెబుతున్నాను నెల్లూరు జిల్లా దురదృష్టకరమైన జిల్లా అనిపిస్తున్నది సోమశిల ప్రాజెక్టు గురించి గవర్నరుగారి ప్రసంగంలో లేకపోవడం విచారంగా వుంది 100 సంవత్సరాల నాడు ఇంగ్లీషు ప్రభుత్వం ఇన్వెస్టిగేట్ చేసిన అన్ని ప్రాజెక్టులు పూర్తి అయినవి కాని సోమశిల పూర్తి కాకుండా వుంది. కనీసం మొదలు పెట్టకుండా కూడా వుండటం మా దురదృష్టం. ఇప్పుడైనా ప్రపంచ బ్యాంకు నుండి సహాయం తీసుకొని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఏప్రిల్ నెలలో ఇందిరాగాంధిగారి చేత శంఖుస్థాపన చేయించవలసినదిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున మాటల ముఖ్యమంత్రి కాదు, చేతల ముఖ్యమంత్రి వచ్చారని చాలామంది సంతోషించారు. కాని అనుభవంలో చూస్తే మాటలకు, చేతలకు చాలా దూరం పెరుగుతున్నది. అందుకు చిన్న ఉదాహరణ చెప్పాలంటే, జిల్లా స్థాయిలో, గ్రామ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో తెలుగులో పరిపాలన జరపాలని ప్రయత్నిస్తూ ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకోబోతున్నాము. దానికి కావలసిన నిధులు చెవులు పిండి వసూలు చేస్తున్నట్లు తెన్నేటి విశ్వనాధం గారిచ్చిన స్టేటుమెంటు బట్టి తెలుస్తున్నది. ఈ నాడు గవర్నరుగా తెలుగు బిడ్డ వచ్చినప్పుడు వారిచేత తెలుగులో ఎందుకు ప్రసంగం చేయించలేదు. చెప్పే మాటలకు, చేసే చేతలకు దూరం ఎంతో ఈ నిదర్శనం చాలు. తెలుగు తెలుగు అని ఘనంగా చెప్పుకుంటూ ఒక తెలుగు గవర్నరుగారి చేత తెలుగులో ప్రసంగం చేయించుకోలేక పోయాము ఇక దేశంలోని ప్రజానీకం పరిస్థితి చూస్తే ఏ వర్గం కూడా తృప్తి పడటం లేదు. వేదవారు గాని, కార్మికులు కాని. విద్యార్థులు కాని ఏ ఒక్క వర్గం కూడా ప్రభుత్వం చేస్తున్న పనులతో సంతృప్తి పడటం లేదు. ఎక్కడ చూసినా నిరాశ కన్పిస్తున్నది. ఈ మధ్య గుంటూరు జిల్లాలో వ్యక్తిగత ప్రాధాన్యం కోసం రన్నింగ్ రేస్ మొదలయింది. నాయకులు తరువాత నాయకులు రావడం, వారి వెనుక కొందరు దండలు పుచ్చుకొని వారి కార్ల వెంట తిరగడం జరిగింది ప్రజలు అన్నారు, మీరు అలాగే వారి వెనుక తిరగండి, లేపు బియ్యం కిలో అయిదు రూపాయలు కూడ అమ్ముతారు అని. విరివిగా ధాన్యం

వస్తున్న నేడు కిలో రెండున్నర, మూడు రూపాయల వరకూ అమ్ముతున్నది 28 లక్షల టన్నులు వస్తుందని ప్రసంగంలో చెప్పారు. కాని కామన్ మ్యాన్‌ను అందుబాటులో వున్నదా అని అడుగుతున్నాను ప్రభుత్వ విధానం ఏమిటని అడుగుతున్నాను.

ఇక, ఎడ్యుకేషన్ గురించి చాలా గొప్పగా చెప్పారు ఒక ప్రక్క ఎడ్యుకేషన్ గురించి తర్జన భర్జనలు జరుగుతున్నాయి. సీటు దొరకడం కష్టంగా వుంది సీటు దొరికితే చదువుకోవడం కష్టంగా వుంది కామన్‌మ్యాన్‌కు కాలేజీల్లో సీటు దొరుకుతున్నదా అని అడుగుతున్నాను. గుంటూరులో తెల్లాకుల జాలయ్య కాలేజి వుంది. అక్కడ యం కామ్‌కు 20 సీట్స్ ఇచ్చారు ఆంధ్రా యూనివర్శిటివారు 2 లక్షలు డిపాజిట్ అన్నారు, 50 పర్శంటు పైన మార్కులు వచ్చిన విద్యార్థి 8 వేలు ఇస్తే సీటు ఇస్తామని, 50 పర్శంటుకు తక్కువ మార్కులు వస్తే 4, 5 వేలు ఇస్తే సీటు ఇస్తామని (కాపిటల్ ఫీజ్) అంటున్నారని మేనేజిమెంటులో ఒకరు చెబితే తెలిసిన విషయం. అలా వ్యాపార పరిస్థితిలోకి ఎడ్యుకేషన్ దిగిపోయిన పరిస్థితి వుంటే ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదని అడుగుతున్నాను. ప్రభుత్వం సిగ్గు లేకుండా చెప్పే విషయం వుంటే మా దృష్టికి తీసుకువస్తే మేము చర్య తీసుకుంటాము, నిదర్శనం తీసుకురండి అని ఆ మాట మళ్లీ చెప్పవద్దని చెబుతున్నాను. ఇక్కడ ఏది చెప్పినా ప్రొవొక్షన్ వుంది ఇదేమాట ప్రజలముందు చెబితే ప్రొవొక్షన్ లేదు. గుంటూరులో ప్రవృత్తి ఉత్పత్తిదారుల మహాసభ జరిగింది. అంతకుముందు నేను బెజవాడలో ఎగ్రికల్చరల్ మినిష్టరుగారిని కలసి అక్కడి రైతులకు ఎరువులు అందటంలేదని అంటే ఎరువులు పుష్కలంగా వున్నాయి, 800 బస్తాల యూరియా వెళ్ళింది, గుంటూరులో ఎరువుల కొరతలేదని అన్నారు. వారితో వాదించడం కష్టం, వారు వినరు గుంటూరు సభలో ఇదేమాట చెబితే రైతులు వినలేదు మంత్రిగారు మా దృష్టికి తీసుకురండి, చర్య తీసుకొంటాము అని చెప్పారు. అక్కడ ముఖ్యమంత్రిగారు కూడ వున్నారు లంచగొండితనం వుంది అంటే మా దృష్టికి తీసుకురండి అంటారు. ఎక్కడ లేదని చెప్పాలి. కరణం మొదలుకొని పైకి వరకూ వుంది ఎవరిని పట్టుకుంటున్నారని నేను సూటిగా అడుగుతున్నాను మంత్రిగారు సమాధానం చెప్పాలి, లంచగొండితనాన్ని మీరు రూట్ అవుట్ చేయలేదు ఆ సంగతి అందరకూ తెలుసు కనుక దాని గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది మీకు రూట్ ఆవుట్ చేయటం చేత కాదు కనుక దానిపై చర్య తీసుకుంటామని చెప్పకండి.

అందరకూ తెలిసిందే ఈ నాడు రూపాయి విలువ 20 పైసలు అని. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదట 13 సంవత్సరాల్లో 20 పైసలు పడిపోయింది. తరువాత 5 సంవత్సరాల్లో 25 పైసలు పడిపోయింది తరువాత 4 సంవత్సరాల్లో 25 పైసలు పడిపోయింది. ఇలా లెక్కవేస్తే ఇప్పటికి రూపాయి విలువ 20 పైసలు వుంది ఇలా అయితే మరో రెండేళ్లలో ఎంత వుంటుందో అర్థం కావడం లేదు. రూపాయి ప్రింటు చేసిన కాగితం ఖరీదు అంత కూడ వుండదేమో. ప్రభుత్వం ఇన్‌ఫ్లేషన్ అరికట్టటానికి ఏమి చేస్తున్నది ? గవర్నమెంటులో చెలామణిలో వున్న డబ్బు కంటే బ్లాక్‌మనీ ఎక్కువగా వుంది. ఆ విషయం

వాంఛూ కమిటీ దగ్గర నుడి చెబుతున్నదే దానిని బయటకు తీసుకురావడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఈ మధ్య ఒక జగ్లరి క్రియేట్ చేసి స్మగ్లర్స్‌ను పట్టుకొన్నామని ప్రజలను మభ్యపెట్టారు ఎక్కడో
12-00 noon వున్నటువంటి యిద్దరు ముగ్గురిని పట్టుకోవడం తప్ప మన రాష్ట్రములో అయితే మరీ అన్యాయం— లెవీ యివ్వలేకని మిసా క్రింద అరెస్టు చేశారు, టాక్స్ ఎవేడర్స్ మీద ఏమి చర్యలు తీసుకున్నారో తెలియదు ఇన్‌ఫ్లేషన్ పోవాలంటే మొదట బ్లాకు మనీని ఆరికట్టాలి. రైతుల పరిస్థితులు అన్యాయంగా వున్నవి, వారికి నీరు లేదు, ఎరువులు లేవు, అందరికి లంచాలు పెట్టి తెచ్చుకున్నవాటితో పండించినా ఆ పంటకు సరైన రేటు లేదు పొగాకు వల్ల మనకు ఫారిన్ ఎక్స్‌ఛేంజి వస్తుంది. కాటన్ చాలా ముఖ్యమైనది ఈనాడు వున్న పరిస్థితులలో రైతుకు గిట్టుబాటు ధర లేదు. రిసెంటుగా ప్రత్తి వుత్పత్తిదారుల మహాసభ జరిగింది, రెండు మూడు రోజులలో యింకొక సభ జరుగుతుంది. దాని గురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది నిన్న గాక మొన్న ముఖ్యమంత్రిగారు అంగీకరించారు, చాలా వుత్పత్తి పెరిగింది, కొద్ది కాలములోనే యితర రాష్ట్రాలకు యితర దేశాలకు ఎగుమతి చేసే పరిస్థితి వుందని చెప్పారు సంతోషించవలసిన విషయం కాని రైతుల సంగతి ఏమిటి? గిట్టుబాటు ధర యిస్తున్నారా? ఇవ్వలేకపోతున్నారు దీని మీద ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరము వుంది. అంతేగాకుండా సంపాదించడం ఒకటి, ధనవంతుల నుండి డబ్బు రాబట్టడం, ఒకటి, అది ఖర్చు పెట్టడమనేది మరొకటి, మొదటిసారిగా యీ మంత్రివర్గము ఏర్పడినప్పుడు అనేక ప్రామిసెస్ చేసింది. మంత్రులు తిరుగవద్దు అనవసరంగా డబ్బు ఖర్చు అన్నారు, ఈనాడు చూస్తున్నాము ఎన్ని రోజులు ఎంత మంది మంత్రులు తిరుగుతున్నారో తెలియకుండా వుంది అంతా వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచరు ఈ ఖర్చును తగ్గించాలి. ప్రభుత్వానికి కావలసింది కేవలం డబ్బే గాదు, నైతిక విలువలు ప్రభుత్వానికి కావాలి ఒక ఉదాహరణ చెబుతున్నాను, మన రాజ్యాంగము ప్రకారము ప్రజలందరికి ప్రొహిబిషన్ ప్రామిస్ చేశాడు కొన్నాళ్ళు అమలు చేశారు. చాతగాక మానివేశారు. ఈ ముఖ్యమంత్రిగారి సమయములో అయినా ప్రొహిబిషన్‌ను అమలు చేయాలని కోరుతున్నాను. ప్రొహిబిషన్ తీసి వేస్తే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం పోతుందని ప్రభుత్వం చెప్పవచ్చు. కోటి రూపాయలు పోయినా పర్వాలేదు, కోట్ల జనం బాగుపడుతారు అది అందరికి తెలిసిన విషయమే. నిజామాబాదులో ఏ ఎం ఎల్ ఎను అయినా అడగండి మా కమిటిలో ఒక ఎక్స్‌పర్టును ఎగ్జామిన్ చేశాము. అసలు కల్లు అనేచానిలో కల్లు అనేది లేదు, పంచదార, బొటాసియం క్లోరైడ్-ఫోమింగ్ ఎజంటు తప్ప మరేమి లేదు. ఈ కల్లు త్రాగుతారా జనం చచ్చిపోతున్నారు. లక్షలాది మంది చచ్చిపోతున్నారు. ఈ జనరేషన్‌లోనే గాకుండా వచ్చే జనరేషన్‌లో కోటానుకోట్ల మంది నిర్వీర్యులు అయిపోతారు ఆదాయము కొన్ని కోట్లు పోతే పర్వాలేదు, కోట్ల మంది బాగుపడుతారు. దానివల్ల వచ్చే జనరేషన్‌వారు యీ దేశాన్ని ముందుకు తీసుకపోతారు. అటువంటి నైతిక పద్ధతిగురించి ఆలోచించాలి. ఒక

యిండిపెండెంటు స్టాండు తీసుకొని మగతనము కలిగిన ప్రభుత్వముగా యిది బుజువు కావాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ సుబ్బమంత్రిగారు స్పీయరింగ్ చేసిన రోజున తాము విన్న ఒక సంగతి ప్రజలు చెప్పింది చాలా బాధగా వుంది డిల్లీలో పార్లమెంటు లాబీస్‌లో కూర్చున్నారు. హైదరాబాదులో పాదుకా పట్టాభిషేకం జరుగుతుందని ఎంపి చెప్పారని ప్రజలు చెప్తే బాధ అనిపిస్తున్నది. మనకు కావలసింది పాదుకాపట్టాభిషేకం కాదు పాదుకుల రాజ్యం గాదు. ఈ నాడు మనకు రామరాజ్యం కావాలని చెబుతున్నాను

(శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :— అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసములో వాస్తవ విషయాలు ఏమి లేవు దేశములో జరుగుతున్న ఘటనలను కొత్తగా వచ్చిన గవర్నరుగారు అర్థము చేసుకోలేదు తిండి సమస్య వుంది. వెంగళరావుగారు వచ్చిన తరువాత లాభము జరుగుతుందని అనుకుంటే వారు దయాదాక్షిణ్యాలతో ధరలను పెంచారు పెంచడమేగాకుండా తమ వర్తకులు యిష్టం వచ్చినట్లు దోపిడి చేసుకోడానికి పరోక్షంగా సహాయపడుతున్నారని కమ్యూనిస్టుపార్టీ తరపున చెబుతున్నాను. ఎందుకు అని వారు అనవచ్చు, వారు ధరలు పెంచారు, వర్తకులు యిష్టం వచ్చినట్లు పెంచుతూ వుంటే వారు చూస్తూ వూరుకున్నారు. వందల వేల బస్తాలు వుంటే పట్టుకోండి అని చెబుతున్నారు గాని పట్టుకోవటం లేదు వర్తకులు వారి యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు, అనుభవిస్తున్నారు. ఇది వెంగళరావుగారి తిండి విధానము సామాన్య ప్రజలకు నెలకు ఒక మనిషికి అర్థ శేరు బియ్యం యివ్వలేని పరిస్థితి వుంది. ఈ ప్రభుత్వ విధానము ఎంత లోపభూయిష్టంగా వుందో తెలుస్తుంది. నిజంగా యీ ప్రభుత్వంచేసే విధానాలవల్ల ప్రజలలో ఒక రకమైన వుద్రిక్తతను తీసుకురావడానికి ప్రయత్నాలు చేయడానికి అనేక విద్రోహశక్తులకు అవకాశం వుంటుంది అనుకుంటున్నాను. స్టీలుప్లాంటు విషయం వుంది, యిక్కడ వెంగళరావుగారు ఎట్లా కూర్చుని వున్నారో ఆ స్టీలుప్లాంటుకూడా అట్లాగే కూర్చుని ఉంది.

(శ్రీ జె వెంగళరావు :—విశాఖపట్టణం ప్రాజక్టు కూర్చునివిలేదు.

(శ్రీ పి. సన్యాసిరావు :—మాఅధ్యక్షాగారిని కలిసినప్పుడు వారు చెప్పిందేమంటే ప్రస్తుతం దేశము ఆర్థికసంక్షోభములో వుంది, ఆయిలుకొరత వుంది, వీటి అన్నింటి మూలంగా స్టీలుప్లాంటు రావటం ప్రస్తుతం సాధ్యంకాదని చెప్పారు. ఎక్స్‌టెన్షన్ కోరకు కేంద్రం రెండున్నర కోట్లు యిస్తామని వాగ్దానంచేసిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు, కాని యింతవరకు యివ్వలేదు. అంత్రక్షణకి తెచ్చిన అమీరుదాది మరియు ప్రజలంతా ఉద్యోగం చేస్తే స్టీలుప్లాంటు విషయములో వెంగళరావుగారు గట్టి పట్టు పట్టి కేంద్రంతో చర్చలు జరిపి ఎలా ఆకర్షించగలిగారో ఆలోచించండి. మేము ఇంకొక కోరుతున్నాము. మేము ఉత్తరాంధ్ర తరపున ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియచేయాలని అనుకుంటున్నాము. ఆయన వెంటనే స్టీలుప్లాంటు విషయంలో ఢిల్లీకి తరపున ప్రతినిధులను పంపించడం మంచిది అలా చేయాలని కోరుతున్నాను.

మన ఆంధ్రదేశముపట్ల కేంద్రము పక్షపాతముతో వుంది, అని చెప్పకతప్పదు దానికొరకు ఆంధ్రప్రజలు అసమ్మతి తెలియజేస్తున్నారు, మన ప్రభుత్వం తరపున కూడా అసమ్మతి తెలియజేయడం మంచిదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి బసప్ప (ఉరవకొండ) —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని వ్యాకయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను ఇప్పుడు దేశములో కావలసినంత కలుషితమైన వాతావరణం ఏర్పడుతున్నది ఈ సందర్భములో మనము చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలలో ఏ విధమైన జాప్యం లేకుండా వేద ప్రజలకు యిచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యంగా బలహీనవర్గాలవారికి షెడ్యూల్డ్ తరగతులవారికి ఏర్పాటుఅయిన కార్పొరేషన్స్‌లో దుర్వినియోగము లేకుండా వారికి చేయవలసిన సహాయ సహకారాలు సక్రమంగా అందజేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. కాబట్టి ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను తు చ. తప్పకుండా అమలుచేయాలని మనవిచేస్తున్నాను.

రెండవ విషయం మనదేశంలో ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ధరల పెరుగుదలను అరికట్టాలి లేకపోతే కలుషిత వాతావరణం ఏర్పడుతుంది.

12 10 p m. ఈ విపరీత ధరలు మన సామాన్యులు జీవితావసర వస్తువులు కొనే స్థితిలో లేరు. వారు బ్రతకలేకుండా ఉన్నారు ఈ ధరలు పెరుగుదల అరికట్టే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇదివరలో మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమయి రాయలసీమ శాశ్వత కరువు నివారణకు ఒక పథకం అమలు చేయాలనుకున్నారు. ఎందుకంటే కొంత కాలంపోతే రాయలసీమ ఎడారి ప్రాంతంగా మారుతుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. ప్రభుత్వం ఇది అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇక లెవి విషయం చూస్తే మా ప్రాంతంలో పెజ్ యల్ సి. క్రింద వడ్లు పండలేదు. సర్కారు ప్రాంతములతో పోల్చి మా ప్రాంతంలో కూడ లెవి వేస్తున్నారు. మా ప్రాంతంలో లెవి వసూలు తగ్గించాలని కోరుతున్నాను. తరువాత చేనేత పరిశ్రమ గురించి గవర్నరుగారి ప్రసంగంలో లేదు. మన రాష్ట్రంలో అయిదువేల చేనేత మగ్గాలున్నాయి. ఒక లక్ష కో-ఆపరేటివ్ సెక్టారు క్రింద ఉన్నాయి రెండు మూడు లక్షల మగ్గాలు ఇండిపెండెంటు వారి క్రింద ఉన్నాయి. చేనేత పారిశ్రామికుల పరిస్థితి ఏమీ బాగుండలేదు. వారి పరిస్థితి మెరుగు చేయడానికి ఏదయినా శాశ్వత పథకం వేసి వారి పరిస్థితి బాగు చేయాలని కోరుతున్నాను ఇక ఇండస్ట్రీస్ విషయం చూస్తే హైదరాబాదు, విశాఖపట్టణం మొదలయిన బస్తీలలోనే పథకాలు వేస్తున్నారు తాలూకా లెవెలులో ప్రతి తాలూకాలోను యీ ఇండస్ట్రీస్ ఓపెన్ చేస్తే చాలా మంది కార్మికులకు పనిదొరికి నిరుద్యోగ సమస్య నివారించడానికి దోహదం అవుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష మహాశయా, గవర్నరు గారి ప్రసంగంలో మేము ఆశించిన అన్నరు రాలేదు. ఒక విధంగా చెప్పాలంటె అది అవార ధాన్యాల ధరల పెరుగుదల విషయంలో. మనకందరకూ తెలుసు

మా పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వచ్చాను. మన రాష్ట్రానికి ధాన్యాగారం వంటిది. ప్రభుత్వం ఎంతయినా ధాన్యం ప్రొక్యూరు చేయవచ్చు. గోదావరి ప్రాంత రైతులు ఎంతో ఇబ్బందిగా ఉన్నారు ఇక్కడ ఇప్పుడు కిలో బియ్యము రు 2-45 నుంచి 3 రూ.లు వరకు అమ్ముతున్నారు. ముఖ్య మంత్రి గారు చెప్పారు. ధరలు తగ్గాలి ధాన్యం రిలీజు చేయకపోతే లేకోవర్ చేసుకుంటామన్నారు. ఉన్న చిక్కేమంటే ప్రభుత్వం వారు నిలవచేసిన మధ్య దళారీలను ప్రోత్సహిస్తూ వారిని ఏమీ చేయకుండా ఉద్యోగులు చిన్న రైతులనుంచి ప్రొక్యురుమెంటు చేస్తున్నారు. కాబట్టి యీ మధ్యదళారీలనుంచి తిండికిపోను మిగిలింది ప్రొక్యురుచేయవచ్చు. ఆహార సమస్య తీవ్రంగా ఉంది అయితే ప్రభుత్వం ప్రొక్యురుమెంటు పాలసీ విషయంలో పొరపాటుచేస్తున్నారు. ప్రభుత్వం వారు ఏమి సాల్యూషనుచెప్పడం లేదు. ప్రొక్యురు మెంటు విధానంవలన ధరలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం మిల్లర్సుపైన ఆధారపడుతున్నారు. ఈ విషయం ఆలోచించాలి. రైతులకు సఫిషెంటుగా ఎరువులు ఇస్తే రైతుల సమస్య సాల్వ్ చేస్తే రైతులు ప్రభుత్వముకు ధాన్యం ఇస్తారు. కాని ఇవి మిల్లర్సుకు పోకుండా ప్రభుత్వమేతీసుకుని సక్రమంగా డిస్ట్రిబ్యూషను చేస్తే తప్ప యీ ధరలపెరుగుదలను అరికట్టలేరు. ప్రభుత్వమే ప్రొక్యురుమెంటుచేసి డిస్ట్రిబ్యూషను సక్రమంగా చేస్తే ధరలుతగ్గుతాయి అంతేకాని మిల్లర్సుపయిన ఆధారపడకూడదు ఈ సంవత్సరం పశ్చిమగోదావరిజిల్లాకు లక్ష 20 వేల ఎకరాలకు నీరు సెకండు క్రాప్‌కు ఇచ్చారు పంటబాగుందని అధికారులు చెబుతున్నారు. రైతుకు చాలా ఇబ్బందిగా ఉంది. వాటర్ ఫెసిలిటిస్ ఏమీ లేవు. నేను ఒక సందర్భంలో చెప్పాను అధికారులు లంచాలుతీసుకుని రైతులను ఇబ్బందిపెట్టి సెకండు క్రాప్ సక్రమంగా లేకుండా చేశారు అని ముఖ్యమంత్రిగారు ఇన్‌స్ట్రక్షనులు ఇవ్వాలి. ఈ సంవత్సరం ఎంతయినా వాటరు ఇవ్వవచ్చు. డిస్ట్రిక్టుకు లక్ష పది వేల ఎకరాలకు ఇచ్చారు. పది వేల రూపాయలు డిమాండుచేశారు ఎకరాకు. గొలేరు నూరంపూడి విషయం చెప్పాను, నీరు ఇచ్చాము కాబట్టి అని కారణాలు చెప్పవచ్చు. లంచాలు తీసుకున్న వారిపేరులు చెప్పమంటే రైతులు అధికారులు ఇబ్బందిపెడతారనే భయంతో రైతులు లంచాలుతీసుకున్న అధికారుల పేరులు చెప్పడంలేదు. ప్రతిసంవత్సరం ఫిల్టర్ పాయింటు, దొంగదాళవా, ఎక్‌సెస్ దాళవాయిల విషయంలో లోకలైజేషను ఆక్టు చేయాలి. వాటికి లక్ష 50 వేలకు నీరు ఇచ్చారు. వారు లంచాలు వసూలుచేస్తున్నారు. వారిప్రవర్తన మహమ్మారి మాదిరిగా రైతులను బాధిస్తూంది. ముఖ్యమంత్రిగారు ఇండిస్ట్రిస్ మంత్రిగా ఉన్నప్పుడు సుగర్ ఫాక్టరీలు జాతీయం చేశాము కేంద్రానికి వ్రాశామన్నారు. రు. 2-50 రేటు ఇప్పుడు 7 రూ. లు ఉంది. సంత్సరానికి వెయ్యి టన్నులు క్రష్ చేసే ఫాక్టరిలున్నాయి. సంవత్సరానికి వెయ్యి టన్నులవరకూ కరిష్ చేస్తాయి. కోటి 50 లక్షల రూపాయలు లాభం ప్రయివేటు వారికి వస్తోంది. ఖర్చుచూస్తే 220 రూ లు మాత్రం అవుతోంది. ప్రభుత్వం రేటు 120 రూ లు 110రూ. లు అంటే ప్రయివేటు మానేజిమెంట్ రేటు ఒక విధంగానూ గవర్నమెంటు వారి రేటు ఒక విధంగానూ ఉంది. గవర్నమెంటు వారి రేటు 2-50 పైసలు ఉంటే

ప్రయివేట్ వారి రేటు 7 రూ. లు ఉంది కోటి యాభై లక్షల రూ.లు సంవత్సరానికి లాభంగడిస్తున్నారు ఖర్చులు పోనూ. ప్రభుత్వరేటు 120 రూ లు 110 ఉంటే యజమానులు ఏమీ ఇవ్వడంలేదు. వారిని ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నది బస్తాకు 220 రూ. లు ఖర్చు అయితే 550 రూ లు వస్తోంది. ఒక కోటి 50 లక్షల రూ.లు ప్రతి ఫ్యాక్టరికి లాభదవస్తోంది. మన రాష్ట్రంలో మూడు నాలుగువేల కెపాసిటీ వున్న ఫ్యాక్టరీలున్నాయి. ఎకౌంటు చెబుతారు ఇన్‌కంటాక్సు వారు అవాయిడ్ చేస్తారు. బ్లాక్ మనికి వారే కారణం బ్లాక్ మని వ్యవహారము బ్లాక్ మార్కెటు వ్యవహారము అందరికీ తెలుసు. గత అసెంబ్లీలో చెప్పారు. వెంటనే యీ సుగర్ ఫ్యాక్టరీలను టేకప్ చేయాలి.

12-20 p.m.

(శ్రీ జె వెంగళరావు —మనంచేయాలని తీర్మానంలేదు కేంద్రంచేయాలి.

(శ్రీ పంకా సత్యనారాయణ :— కేంద్రంవారు మా వల్లకాదు రాష్ట్రాలు టేకప్ చేసుకుంటే మాకు అభ్యంతరంలేదు అన్నారు. మీకు ఏమి అభ్యంతరం? సెంటరుకు మనం రిక్వెస్టు చేసాము. వారు మనకు అధికారం ఇచ్చారు అది చేస్తే మీచేతులలో కాసలసినంత డబ్బు ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంటువారు రాష్ట్ర ప్రభుత్వాలు నేషనలైజు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదన్నారు అటు వంటప్పుడు మన ప్రభుత్వానికి నేషనలైజు చేయడానికి అభ్యంతరం ఏమిటి? ముఖ్యమంత్రిగారు దీనిపై రిప్లయి చెప్పాలని కోరుతున్నాను నేను మరొక విషయం చెప్పదలచాను అది మన సైనాన్ని మినిష్టరుగారు జాగ్రత్తగా ఆలోచించాలి. సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు జాగంమీద పన్ను పోయే లూప్ హోల్ మన యాక్టులో ఉన్నది. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యే జాగరీ మీద పన్ను వేయకూడదని మరం టాక్సేషనులో ఒక క్లాజు పెట్టుకున్నాము. దాని చాటున సైతుల దగ్గర కొన్నట్లుగా జాగరీ మర్చంట్సు రిసీట్సు తీసుకొని టాక్సు ఆఫీసర్సుకు ఫలానా వారిగ్గర కొన్నాము అనిచెప్పి బయటకు పట్టుకొని పోతున్నారు. వారిమీద పన్ను వేసే అధికారం లేదు తాత్కాలికంగా ఆఫీసర్సు పన్నుకట్టిస్తున్నారు. వాళ్లు ట్రిబ్యునల్సుకు వెళ్లగానే తిరిగి ఇచ్చివేస్తున్నారు. యాక్టులో షుగర్ సెల్లర్ మీద, సైతుమీద పన్నువేయాలని ఉన్నది. ఈ యాక్టును అమెండు మెంటు చేసినప్పుడు అసెంబ్లీలో ఈ విషయం గురించి ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పుడు ప్రధానమంత్రిగారు సైతులమీద పన్ను వేయరుమని మాకు ఇచ్చారు. కానీ ఆఫీసర్సు డిపార్టుమెంటువారు లక్షలాది సైతులదగ్గర వసూలు చేస్తున్నారు. సైతు అమ్మేవాడు, టాక్సు మాత్రం కొన్నవాడు వసూలు చేస్తున్నాడు. ఈ విషయాన్ని నేను టాక్సు కమిటీలో తీసుకొని వచ్చాము. అయినా ప్రభుత్వం సైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని వైలేట్ చేసి ఈవాడు వసూలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు పోయే జాగరీమీద పన్ను వేసే అవకాశం మనం చూడాలి. జాగరీ సైతులమీద పెద్ద ప్రాబ్లం పడివున్నది. ఎక్కడ అమ్మినా పన్నువేసే అమెండుమెంటు పెట్టుకోవాలి. లేకపోతే ఈ పన్ను ఎవేజన్ కాకుండాలేదు ఈ సెషన్‌లోనే దానికి అమెండుమెంటు తీసుకొని రావాలి. లేకపోతే 20 కోట్ల రూపాయలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడమేకాకా పోతున్నాడు గనుక [illegible]

(శ్రీ జె వెంగళరావు :—రైతు పేరుమీదే వర్తకులు ఎగుమతిచేస్తే అప్పుడు ఏమిచేయమంటారు?

(శ్రీ వంకా సత్యనారాయణ :—రైతు పేరుమీద ఎగుమతి చేస్తున్నారు. రైతుమీద పన్ను వేయమని యాక్టు పెట్టాము. రైతు పన్ను ఇవ్వలేడు. రైతు ఎకౌంట్సు మెయిన్ టెయిన్ చేయలేడు. రైతు పేరులేని పేరుకూడా వ్రాస్తున్నారు వర్తకులు ఫలానా రైతుదగ్గర కొన్నామని రైతు పాలేరుపేరు వ్రాస్తున్నాడు పన్ను ఇవ్వలేక. ఏమైనా మనం పన్నువసూలు చేయాలంటే వర్తకుడు దగ్గర వసూలుచేసే మార్గం ఆలోచించక పోతే మనకు నష్టం వస్తుంది ఇది న్యాయసమ్మతం అవునా కదా ఆలోచించండి. వారు కోర్టుకుకూడా వెళ్లి కోర్టునుంచి స్టే తెస్తారు. అదికూడా నిజం అందుచేత అటువంటి అవకాశం లేకుండా మల్టీ పర్పస్ పెడితే కాని మార్గం కనిపించడంలేదు. బెల్లం ఎవరిదగ్గర దొరికితే వారి మీద పన్ను వేసేమార్గం పెడితే మనకు ఉపయోగంగా ఉంటుంది మల్టీపాయింటు టాక్సు గతంలో రైతులకు వేసారు. తరువాత అది తీసివేసారు ప్రభుత్వ యంత్రాంగం, టాక్సు ఆఫీసర్సు, లెజిస్లేటర్సుకలసి ఆలోచించి రైతులమీద పన్ను పడకుండ జాగిరిమీద పన్ను పడేటట్లు మనకు పన్ను పోకుండా చూడవలసిన అవసరం ఉన్నది కాబట్టి ఈ సమస్యకు థాట్ ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత బంజరు సమస్యల గురించి ఒక మాట చెప్పవలసి ఉన్నది. వీటికి ఒక టార్గెట్-ఆరుమాసాలలో పట్టాలు ఇస్తామని అన్నారు అలాగ అని 6 మాసాలు అయింది. ఇంతవరకు సమస్య పూర్తి కాలేదు. ఫలానా తేదీనాటికి పూర్తికావాలంటే అవాలి. లేకపోతే కోర్టులకు పోవడం చేస్తున్నారు. తెలుగు మహాసభల గురించి (శ్రీ వెంకటరత్నం గారు చెప్పారు. మన ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టలేదా? ఖర్చు పెట్టవచ్చు డిపార్టుమెంట్సునుంచి వసూలు చేయమని అంటే 2, 3 కోట్ల రూపాయలు వసూలుచేస్తారు. మనకు 50 లక్షల రూపాయలు జమకడతారు. ఈ విషయం అందరికి తెలుసు ఇది మంత్రులు కానప్పుడు మీకు తెలియదా? డిపార్టుమెంటు ద్వారా మనం ఏ ఫండ్సు వసూలు చేసినా వసూలు చేసినదానిలో 30% నుంచి 50% ఖంచె ఎప్పుడూ ఎక్కువ జమకట్టరు. మిగిలినది బోగసూఉంటుంది. తెలుగు మహాసభలను మరం ఘనంగా జరుపుకోవలసిందే. ప్రభుత్వంనుంచి 50 లక్షల రూపాయలు ఖర్చు పెడతామంటే అసెంబ్లీ శాంక్షను ఇస్తుంది. ఇలాగ డిపార్ట్ మెంటల్ గా చేస్తే కరక్టుగా మేము మార్గం చేసినట్లు అవుతుంది. తరువాత ధరణిని అడువులో పెట్టాలి అంటే మిల్లర్సుమీద ఆధారపడే విధానం పోవాలి. మిల్లర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం రావాలి. పంచదార మిల్లులమీద మీరు జూదమాడే కోటిమీద కోట్లు రూపాయలు [illegible] [illegible] [illegible]

పెర్మిషన్ యిస్తున్నారు. మీరు దానికి లొంగకుండా మీరు చేసిన వాగ్దానాలను అతురాలా అమలు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జె వెంగళరావు:—అధ్యక్షా, గత 3, 4 రోజులనుంచి గవర్నరుగారి ప్రసంగంమీద గౌరవ సభ్యులు మాట్లాడారు జనవరి 24 వ తేదీనాడు గవర్నరు ప్రసంగంమీద నేను జవాబు చెప్పాను. అప్పుడు నేను ఏమి చెప్పానోనని నిన్న రాత్రి ప్రొసీడింగ్సు తెప్పించుకొని చూశాను. దానిని ఎంతవరకు చేశామో లేదో అని నేను చెప్పినట వంటి జవాబు అంతా రెండు గంటలు కూర్చొని చదివాను నేను ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా సంవత్సరానికి బాలెన్సు షీట్ డ్రా చేయాలి. ఏమి సాధించాము, ఏమి చెప్పాము అని, ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయి, సాధించలేకపోవడానికి ఇబ్బందులు ఏమి ఉన్నాయని ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం వున్నది. తమకు కొన్ని విషయాలు చెబుతున్నాను. చెప్పినటువంటి వాగ్దానాలు చాలా చేయలేదని గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. నేను వాటి గురించి విడివిడిగా చెబుతాను గౌరవ సభ్యులనుంచి ఒక విమర్శ వచ్చింది. ఈ అసెంబ్లీ సమావేశాన్ని మీరు చాలాకాలం జరపకుండా ఆర్డినెన్సు ఇస్యూచేసి కార్యక్రమం చేశారు అసెంబ్లిని ఫేస్ చేయడానికి భయపడ్డారనేమాట చెప్పారు. వేరే దురుద్దేశంతో చేయలేదని మనవిచేస్తున్నాను బిజినెస్ లేక చేయలేదు అసెంబ్లిని చూసి భయపడవలసిన అవసరం ఆంధ్రదేశంలో మాకు లేదని నేను మనవి చేస్తున్నాను. ఆర్డినెన్సు అత్యవసర పరిస్థితులలో సౌలభ్యంకోసం చేశాము. వాసును దాటించాలని కాదు. గత సంవత్సరం మనం రాష్ట్రపతి పరిపాలన తరువాత ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఈ ఆరునూత్రాల పథకాన్ని ఈ సంవత్సర కాలంలో అమలుచేసే కార్యక్రమాన్ని బాధ్యతతో తీసుకున్నాము చాలావరకు పూర్తి అయింది. ఇంకా రెండు విషయాలు పూర్తి కావాలి 1. సర్వీసెస్ ట్రిబ్యునల్ విషయంలో, 2 సర్వీసెస్ విషయంలో కేడర్సు నిర్ణయించడానికి ప్రెసిడెన్షియల్ ఆర్డరు రావలసి వుంది త్వరలో అదికూడా పూర్తిఅవుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను సిక్స్‌పాయింట్ ఫార్ములాలో మొట్టమొదటిది-ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో
12-30 p.m. అడ్మిషన్స్ కోసం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇస్యూ చేశాము. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వంవారు 90 కోట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. వారు ఆ డబ్బు కొంత రిలీజ్ చేశారు. మిగతా కార్యక్రమాలగురించి నేను ఇవాళ ఉదయం క్వచ్చన్స్‌కు ఆన్సర్ చేస్తూ చెప్పాను. వెనుకబడిన ప్రాంతాలన్నీ నిర్ణయించి ఆ రీజినల్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ చెప్పిన ప్రకారం ఆ డబ్బు అంతా డిపార్టుమెంట్స్‌కు కేటాయించి వెంటనే పని చేయవలసినదిగా ఆర్డర్ కూడ వేశాము. ఈ వచ్చిన డబ్బు అంతా ప్రొడక్టివ్ స్కీమ్సుమీద ఖర్చు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ఈ డబ్బు రోడ్స్‌మీద, భవనాలమీద ఖర్చు పెట్టకుండా ప్రొడక్టివ్ స్కీమ్సుమీద ఖర్చు పెట్టాలని, ఉత్పత్తి బాగా పెంచాలి అని—పెద్ద కార్యక్రమాన్ని తీసుకొన్నాము. 5 కోట్ల రూపాయలు మైనర్ ఇరిగేషన్ కోసం ఖర్చు పెడుతున్నాము. 8 కోట్ల రూపాయలు ఎలక్ట్రిసిటీకోసం ఇస్తున్నాము. 2 కోట్ల రూపాయలు ఎగ్రికల్చర్ డెవలప్ మెంట్, వెటర్‌నరీ కోసం

ఇస్తున్నాము పరిశ్రమలకోసం నాలుగున్నర కోట్లు ఇస్తున్నాము. ఎప్పుడూ మన రాష్ట్రంలో ఖర్చు పెట్టనంత డబ్బు ఇపుడు పారిశ్రామికీకరణకోసం పరిశ్రమల కోసం ఖర్చు పెడుతున్నాము. ఈ ఐదు సంవత్సరాలలో మన రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలనే పెద్ద పట్టుదలతో యీ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ డబ్బులో కొంత భాగాన్ని హాయ్యర్ ఎడ్యుకేషన్ కోసం మనం ఖర్చు పెడుతున్నాము. నేను గతసారి కూడ చెప్పాను ఇక్కడ కొంతమంది విద్యార్థులకు అడ్మిషన్స్ దొరకవు అనే అనుమానం వచ్చినపుడు-ఉస్మానియా యూనివర్శిటీలో అడ్మిషన్స్‌కు ఎక్కువగా అవకాశాలు కలుగజేయటానికి-యీ డబ్బునుండి కాకుండా-అదనంగా 88 లక్షల రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌నుండి ఇవ్వటం జరిగింది హాయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతి యూనివర్శిటీ పరియాలో రెండు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ శాంక్షన్ చేయటానికి గవర్నమెంట్ ఒప్పుకొన్నది ఈ మధ్య యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ సబ్‌కమిటీ వచ్చింది. నేను మాట్లాడాను. మూడు యూనివర్శిటీలకు డబ్బు ఇచ్చి వారు ఆ కేంద్రాలు స్థాపించే అవకాశం ఇచ్చాము వారు ప్రొసీడ్ అవుతున్నారు నేను ఇదివరకు చెప్పినట్లు—అనేక చోట్ల వాగ్దానం చేసినట్లు—వచ్చే విద్యాసంవత్సరంనుండి వరంగల్‌లో కాకతీయ యూనివర్శిటీ, గుంటూరులో నాగార్జున యూనివర్శిటీ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అప్పుడే 10 లక్షల రూపాయలు వాటికి విడుదలచేసి ఆ విశ్వ విద్యాలయాలు స్థాపించటానికి యూనివర్శిటీ గ్రాండ్స్ కమీషన్‌తో మాట్లాడి వారిని ఒప్పించటం జరిగింది ఆ కార్యక్రమాన్ని కూడ సాధించగలమనే విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను. ఆ యూనివర్శిటీస్ వచ్చేటప్పటికి—మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారుచేయాలి. దానికోసం రూ 10 లక్షలు విడుదల చేయటం జరిగింది ఇక సెంట్రల్ యూనివర్శిటీకి సంబంధించి వైస్ ఛాన్సలర్ వచ్చారు. వారు కొంత సిబ్బందిని వేసుకొన్నారు ఆ యూనివర్సిటీకి కావలసిన పర్మినెంట్ బిల్డింగ్స్‌కు కావలసిన స్థలాన్ని కూడ ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకరించింది. వారి కార్యక్రమం ప్రారంభం అవుతుందనే మాట మనవి చేస్తున్నాను. వారికి కావలసిన డబ్బు కేంద్రప్రభుత్వంవారు వారికి రిలీజ్ చేశారు. వారు కూడ ఆ కార్యక్రమం చేస్తున్నారు. ఇక—హైదరాబాద్ సిటీ విషయం ఉంది. హైదరాబాద్ సిటీ చాలాకాలంగా నెగ్లెక్ట్ చేయబడింది, ఇక్కడ ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలేదు, ఏది వచ్చినా జిల్లాలమీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది, యీసిటీని నెగ్లెక్ట్ చేస్తున్నారు—అనేమాట ఏదైతే ఉన్నదో దానిని తీసివేయటానికి—హైదరాబాద్ సిటీకి మాస్టర్ ప్లాన్ తయారుచేసి 10 కోట్లరూపాయలు ఐదు సంవత్సరాలలో ఖర్చుపెట్టాలని ఒక నిర్ణయం తీసుకొని దానిని ప్లానింగ్ కమీషన్‌కు సబ్‌మిట్ చేయటం జరిగింది అప్పుడే వారు ఒకకోటిరూపాయలు విడుదల చేశారు. అడబ్బును ఖర్చు పెట్టటానికి మునిసపల్ కార్పొరేషన్‌కు వెంటనే ప్రొసీడ్ కావలసినదిగా ఆర్డర్ ఇవ్వటం జరిగింది. మనదగ్గర ఉన్నటువంటి కొన్ని పట్టణాలను అభివృద్ధి చేయటానికి సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని మనంచేయటానికి మనం ఒకచట్టాన్ని ఇక్కడ పాస్ చేశాము. కొన్ని రోజుల క్రిందటనే ఆయాక్టు ప్రెసిడెంట్ రెసుక్ష-

ఆమోదం పొంది వచ్చింది కొద్దికాలం తర్వాత, డెవలప్‌మెంట్ అథారిటీని, ఆ కమిటీలను వేసి. ఆకర్షణీయంకూడా చేయటానికి హైదరాబాద్ సిటీ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని యీ కార్యక్రమం చేయటానికి ప్రభుత్వం ముందుకు పెడుతుందని మనవి చేస్తున్నాను. నిన్న శ్రీరాములుగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. మన ప్రభుత్వం మనం నేరించిన బిజినెస్‌ని వేరే అమ్ముకొని ఆ వచ్చే డబ్బుతో యీ ప్రాజెక్టులు కట్టాలి, మరి ఎందుకోసం సెంటర్ మీద ఆధారపడాలి, అన్నారు శ్రీరాములుగారు ఇండిపెండెంట్‌గా వారు అట్లా చెప్పారు నేను ఒక పార్టీకి చెందినవాడను మాకు ఒక సమగ్రమైన బాధ్యత ఉంది. ఈ దేశంలో మాపార్టీ రాష్ట్రాన్ని కేంద్రాన్ని పరిపాలిస్తున్నది మేము రాష్ట్రంయొక్క, దేశంయొక్క అవసరాలు దృష్టిలో ఉంచి మేము చేయవలసిన బాధ్యత ఉన్నది కాబట్టి మేముంతో బాధ్యతతో వ్యవహరించవలసిఉన్నది.

(శ్రీ పి.వి.కె రావు:—ఈ రాష్ట్రాన్ని మాడ్చి దేశాన్ని చూస్తారా? ఈ రాష్ట్రంలో తిండి లేకుండా మాడ్చి, ఇతర రాష్ట్రాలకు పంపిస్తారా? మీకు పగ్గాలు ఎక్కువా? పార్టీ ఎక్కువా?

(శ్రీ జె వెంగళరావు — ప్రజలను దృష్టిలో పెట్టుకొని మా పార్టీ పని చేస్తుంది. వగ్గాలు లేకుండా మా పార్టీ ఎక్కడ ఉంటుంది? శ్రీరాములుగారు చెప్పినట్లు మనం యీ ప్రాజెక్టులను సాధించాలి ఈ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వము మీద ఒక ఒత్తిడి తీసుకొని రావాలనే విశ్వాసంతో చెబుతున్నాను. ఈ రాష్ట్రానికి ఎంత డబ్బు ఇచ్చినా యీ రాష్ట్రము యొక్క అవసరాలే కాకుండా, మొత్తం దేశంయొక్క అవసరాలలో సగం వరకు తీర్చగలిగిన స్థోమత శక్తి యీ రాష్ట్రానికి ఉన్నదని ప్రధానమంత్రి, కేంద్రప్రభుత్వంలో ఉన్నవారు గుర్తించేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను. గౌ. సభ్యులు చెప్పిన మాటే నేను కూడా వారిని అడిగాను మేము ఎందుకోసం ఇన్ని లక్షల టన్నులు మీకు ఇవ్వాలి? మేము నేకరించి ఇతర రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వాలి, వైట్ ఎలిఫెంట్ లాంటి ప్రాజెక్టులు మా పైన పెట్టారు. వాటిని పూర్తిచేసుకోవే శక్తి రాష్ట్రానికి లేదు, మీరు సహాయం చేయకపోతే మేమేమి చేస్తాం ఇవన్నీ పూర్తిచేసుకోవాలి—అనే మాట చెప్పినపుడు వారు ఒప్పుకొన్నారు. మనుషులకాకాలక్ష్యపెట్టిన మాట నిజమే—అన్నది వారు ఒప్పుకొన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తిచేస్తే మన రాష్ట్రం మన రాష్ట్ర అవసరాలలో సగం, యావత్ దేశ అవసరాలను తీర్చే మొత్తం దేశానికి సహాయం చేసే శక్తి ఉన్నదనేది వారు గుర్తించేటట్లు చేశాము. మన యూ అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోపల ఆ సంతోషకరమైన మాట చెప్పగలిగే అవకాశం నాకు కలుగుతుందని విశ్వసిస్తున్నాను. నేను ప్లాన్స్ డిస్కషన్‌కు వెళ్ళి—ఆ డిస్కషన్ పూర్తి చేయకుండా వెనక్కు తిరిగి వచ్చానని, ఈ ప్లాన్సులో యీ డబ్బుతో ప్రాజెక్టులు పూర్తిచేయలేము. ఈ ప్లాన్స్‌కోసం కేంద్రంలో గవర్నమెంట్ గత మూడు సంవత్సరాలనుండి తీసుకోవలసిన సహాయాన్ని ఇస్తూవస్తూ ఇంకా ఇవ్వవలసిన ఇవ్వకుండా పెండింగులో ఉన్నదని చెప్పాను. 47 కోట్లు బాకీ ఇస్తే

మన స్వంత రిసోర్సెస్‌తో యీ కార్యక్రమాలన్ని చేయలేము అనే దృష్టితో ప్లానింగ్ కమీషన్ వైస్‌చైర్‌మన్ హక్సర్ గారితో చెప్పాను. 1973-74 లో ఉన్న యీ 48 కోట్ల రూపాయల విలువ ఎంత ? 1975-76 లో ఆ 48 కోట్ల రూపాయల విలువ ఎంత ? మీరు యీ డబ్బు ఇచ్చి-యీ ప్రాజెక్టులు పూర్తి చేయమంటే ఎట్లా అవుతుంది. ఎన్ని సంవత్సరాలలో పూర్తవుతుంది ? 100 కోట్ల రూపాయల ఎస్టిమేట్స్‌తో మొదలు ప్రారంభమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి రివైజ్డ్ ఎస్టిమెట్స్ రు 312 కోట్లు అయినది. ఈ మధ్యనే రివైజ్డ్ ఎస్టిమేట్ రు. 312 కోట్లకు నేను సంతకం పెట్టాను ఇంకొక పది సంవత్సరాలకు అది రు. 412 కోట్లకు పెరుగుతుంది. అది ఎవరికి నష్టము ? అది దేశానికి నష్టము, ప్రజలకు నష్టము అనే మాట గుర్తుంచుకోవాలి ; మీరు రియలిస్టిక్‌గా ఆలోచించండి, వెంటనే రిజల్ట్ వచ్చే ప్రాజెక్టులకు డబ్బు ఇచ్చి దేశానికి లాభం వచ్చేటట్లు చేయండి—అని హక్సర్‌తో మాట్లాడాను. నేను వారిని కన్‌వెన్స్ చేయగలిగానానే విశ్వాసం నాకు ఉంది. నాగార్జునసాగర్, శ్రీశైలం-యీ రెండు ప్రాజెక్టులు పూర్తి చేయటానికి నాలుగు సంవత్సరాలలో అవుట్ సైడ్ ది ప్లాన్ పూర్తి డబ్బు వస్తుందనే విశ్వాసం నాకు ఉంది. ఈ సమావేశాలు అయ్యేలోపల ఆ మంచి మాట మీకు చెప్పగలుగుతానానే ధైర్యం నాకు ఉంది సెంటర్‌లో ఉన్నటువంటి జగజీవన్‌రాం, హక్సరుగార్లు నన్ను ఒక మాట అడిగారు. నాగార్జునసాగర్‌కు 4 సంవత్సరాలలో మీకు డబ్బు ఇస్తాము, నాగార్జునసాగర్ క్రింద ఎంత ఆయకట్టు డెవలప్ చేయగలరు, ఎంత ఎక్‌స్ట్రా ప్రొడక్షన్ తీసుకురాగలుగుతారు, ఆ ఫిగర్స్ ఇవ్వండి—అడి అడిగారు. ఆ ఫిగర్స్ తయారై, ఢిల్లీకి పంపించడం జరిగింది వారు నాగార్జునసాగర్‌కు పూర్తిడబ్బు 4 సంవత్సరాలలో ఇవ్వగలిగితే ఒక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద డెవలప్ అయ్యే ఆయకట్టు మీద 20 లక్షల టన్నుల బియ్యాన్ని పండించే శక్తి మనకు కలుగుతుందని మనవి చేస్తున్నాను. చాంట్లో, 8, 9 లక్షల టన్నుల బియ్యం సెంట్రల్ పూల్‌కు ఇవ్వగలిగే శక్తి మనకు ఉంటుంది. ఇప్పటికే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడల మీరు అశ్రద్ధచేయటంవల్ల ఎన్ని వందల లక్షల టన్నులు బియ్యం ప్రొడక్షన్ లేకుండా నష్టమైనదో మీరు ఒకసారి ఆలోచించండి, ఈ 20 లక్షల టన్నుల బియ్యాన్ని మనం ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోవాలంటే—సంవత్సరానికి అందుకు ఎన్నివందల కోట్ల రూపాయాలు ఖర్చుపెడుతున్నాము—అన్నది మీరు దయచేసి ఇప్పటికైనా ఆలోచించి—మాకు యీ డబ్బు ఇవ్వగలిగితే, దీనికి ఇంత పొటెన్షియాలిటీ ఉంది, దీనిని అభివృద్ధిచేస్తే ఇంత పంట వస్తుంది, ఇప్పటికే ఇంత నష్టపడిపోతున్నాము. సంవత్సరంలో ఆరు మాసాలు నాగార్జునసాగర్‌లో నీరు నీరు సముద్రములోకి వెళ్ళిపోతున్నది, మనం వాడుకోలేకుండా ఉన్నాము, ఓవర్ ఫ్లో అవుతున్నది అనిచెప్పి—యీ ప్రాజెక్టు పూర్తిచేసుకోవటానికి పూర్తి డబ్బు ఇవ్వమని అడిగాము. ఆంధ్రదేశంలో మనకు మేలుచేయటానికి కాదు, యావత్ దేశంకోసం ఆ డబ్బు ఇవ్వమని అడిగాము. ఈనాడు గోధుమలు దిగుమతి చేసుకోవచ్చునుగాని, ఎక్కడనుండి బియ్యం దిగుమతి చేసుకొనే అవకాశంలేదు. మనం పొచ్చు పంట పండించాలిగాని, ఏ దేశానికి కూడ మనకు సరిపడే బియ్యం ఇచ్చే శక్తి లేదు.

12-40 p. m

అందువల్ల మన రాష్ట్రంలో ఈ ప్రాజెక్టును పూర్తిచేయడం అత్యవసరం. దీనివల్ల లాభం యున్నది ఇప్పటికే మనం ఆలస్యం చేశాము, పొరపాటు చేశాము అనే అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి కలిగించి దీనిని పూర్తి చేయడానికి కావలసిన డబ్బును వారు యిచ్చే వాతావరణం కలుగజేశాము. దానిని సాధించడానికి అవకాశం కలుగుతుందనే అభిప్రాయం నాకు ఉన్నదని మనవి చేస్తున్నాను గోదావరి బరాజ్ ఎన్ని సంవత్సరాల క్రితం మనం మొదలు పెట్టాము. రైతుల దగ్గర ఎన్ని రూపాయలు బరాజ్ సెస్ క్రింద వసూలు చేశాము. దానిమీద జీతాల క్రింద ఎంత ఖర్చు పెడుతున్నాము, యాక్చుయల్‌గా ప్రాజెక్టు మీద ఎంత ఖర్చు పెట్టాము ఈ రకంగా డబ్బు ఖర్చు పెడితే యింకా ఎన్ని సంవత్సరాలకు గోదావరి బారేజ్ పూర్తి అవుతుందనే విషయం ఆలోచించాలి వరల్డ్ బ్యాంక్ ఎక్స్‌పర్ట్స్ వచ్చి ఒపినియన్ యిచ్చారు ఈ ప్రాజెక్టుకు ఏ నిమిషంలో అయినా ఏ ప్రమాదం అయినా జరిగితే జరగవచ్చు. దీని విషయంలో నమ్మకం లేదు అని చెప్పారు. మన మీద చాల పెద్ద బాధ్యత యున్నది సర్ ఆర్థర్ కాటన్ 140 సంవత్సరాల క్రితం కట్టిన ప్రాజెక్టు, ఫుమారు 12 లక్షల ఎకరాలను సస్య శ్యామలం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా ఉన్న ప్రాజెక్టును మనం అభద్ర చేయడానికి వీలు లేదు. ఈ రకంగా కోటి రెండు కోట్ల రూపాయలు పెడితే 20 ఏళ్లకు కూడ పూర్తి చేయలేము. అందుకోసం కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి వారిని ఒప్పించి 85 కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ తీసుకువచ్చి ఈ ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలనే మన ఆఫీసర్స్ వాషింగ్‌టన్ వెళ్ళి అగ్రిమెంట్ మీద సంతకం చేశారు. ఫైనల్ అగ్రిమెంట్ మీద కొద్ది రోజులలో సంతకం అవుతుంది. మొదటి సంవత్సరం నాలుగు కోట్ల రూపాయలు, ఆపై సంవత్సరం రు 24 కోట్లు, ఆపై సంవత్సరం రు 24 కోట్లు ఖర్చు పెట్టాలని ప్లాన్ అయింది. ప్రిలిమినరి అగ్రిమెంట్ మీద మన వారు సంతకం పెట్టారు. ప్లాన్ ఫైనల్ అయింది. వచ్చే సంవత్సరం గ్లోబల్ కెండర్స్ పిలిచి ఈ కార్యక్రమం కూడ పూర్తి చేయాలి. సి. వి కె. రావుగారి వంటి వారికి యిది ఎంతో సంతోషకరమైన వార్త. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జిల్లాలకు ఏమి ఖర్చు పెట్టలేదు, ఇతరచోట్ల ఖర్చు ఖర్చుపెడుతున్నది, అభద్ర చేస్తున్నదనే మాట రాకుండా ఉండాలి. ఈ ప్రాజెక్టుకు అత్యవసరమైన ప్రాధాన్యత రాష్ట్రప్రభుత్వం యివ్వాలి. దీనిని పూర్తిచేయాలనే పట్టుదలతో మన రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నది ఉభయగోదావరి జిల్లాల ప్రజలు ఎవరు కలిసినా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొన్నదనే నమ్మకం కలిగిందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను పోచంపాడు ప్రాజెక్టు మనం అనుకొన్న ప్లాన్ ప్రకారం, నడుస్తున్నది. దానికి వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ యిదివరకే దొరికింది. ఆ కార్యక్రమం కూడ చురుకుగానే జరుగుతోంది. వంశధార ప్రాజెక్టు కూడ నత్తనడక నడుస్తున్నది. ఈ ప్రాజెక్టుకు గత సంవత్సరం కోటి రూపాయలు ప్లాన్‌లో కేటాయించడం జరిగింది. ఎన్ని యిబ్బందులు ఉన్నా సరే ఈ ప్రాజెక్టుకు మీద యింకా 60 లక్షల రూపాయలు స్టేట్ ఫైనాన్సెస్ నుంచి ఎక్కువ యిచ్చి ఆ పని కుంటు పడకుండా చేయాలని వచ్చే సంవత్సరం దానిమీద ఎక్కువగా చేసి చేయాలని అనుకుంటున్నాము. శ్రీకాకుళం జిల్లా

వాసులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు. మన మీద నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి బరువులు లేకుండాపోతే ఈ ప్రాజెక్టు కూడ తొందరగా పూర్తి చేయాలనే దానిలోనే ప్రభుత్వం యున్నది. పని కుంటువడ కుండా చెప్పిన దానికన్న యింకా 50 లక్షల రూపాయలు ఎక్కువదాని మీద ఖర్చు పెడుతున్నామని మనవి చేస్తున్నాను.

నిజాంసాగర్ ప్రాజెక్టు విషయం గత సంవత్సరం గవర్నరుగారి స్పీచ్ సందర్భంలో చెప్పాను. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మొట్టమొదట నిజాంసాగర్ వెళ్లాను. నిజాంసాగర్ ప్రాజెక్టు సిల్ట్ వల్ల పూడిపోయి వాటర్ స్టోరేజ్ కెపాసిటి తక్కువ అవడం వల్ల ఒకనాడు సస్యశ్యామలంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా కరువు కాటకాలతో ఉండి ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న నిజాం షుగర్ ఫాక్టరీ మూతపడిపోయి కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చినది. దానిని రిమోడల్ చేసి కెపాసిటి పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకొని గత సంవత్సరం ఒక కోటి రూపాయలు శాంక్షన్ చేశాము. పని జరుగుతున్నది ఈ సంవత్సరం కూడ బడ్జెట్‌లో కోటి రూపాయలు చేసి, షుమారు 7, 8 కోట్లి రూపాయలు మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టి ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలి. అదృష్టవశాత్తు ఈ సంవత్సరం వర్షాలు బాగా పడివాయి. గేట్స్ ఎరక్ట్ చేశారు 4 and odd టి ఎమ్.సి. వాటర్ ఎక్స్టారి చేయబడింది. దానితో పంటలు బాగా ఉన్నాయి. ఈ సంవత్సరం నిజామ్ షుగర్ ఫాక్టరిలో షుమారు 6 లక్షల టన్నుల చెరకు క్రష్ చేయబడుతుంది బాగా ఫలిస్తుందని మనవి చేస్తున్నాను దానికి శాశ్వత నివారణ కార్యక్రమం కూడ చేయాలి. ఇది పెంపరరి ఎరేంజ్ మెంట్ శాశ్వత కార్యక్రమం చేయడానికి సింగూరు అనే చోట ఆనకట్ట నిర్మాణం చేయాలి. సింగూరు దగ్గర రిజర్వాయర్ ఆనకట్ట సర్వేకోసం డివిజన్ వేశాము. తయారు అవుతున్నది. దానితో హైదరాబాద్‌కు వాటర్ సప్లయి స్కీమ్,నిజాంసాగర్ స్టెబిలైజేషన్ చేసే ఈ కార్యక్రమం తీసుకోడానికి స్టాఫ్ వేయడం అయింది. ఇది లాంగ్ రేంజ్ వ్యవహారం. షార్ట్ రేంజ్ రెమిడి కోసం యిప్పుడు కార్యక్రమం చేశాము, లాంగ్ రేంజ్‌తో ఎట్లా ఫేస్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్టిమేట్ రెడిగా పెట్టుకుంటే మన దగ్గర డబ్బు ఉంటే చేసుకోవచ్చుననే ఉద్దేశ్యంతో సింగూరు రిజర్వాయర్‌గాని ఆనకట్ట కట్టడానికి గాను గవర్నమెంట్ ప్రొసీడ్ అవుతున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీనివాసుల్ రెడ్డిగారు సోమశిల గురించి చెప్పారు. సోమశిల ప్రాజెక్టు నెల్లూరు జిల్లా వాసులకు ప్రాణప్రదమైనది. అది చేయాలని వారు చెప్పినది నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. తప్పకుండా చేయాలనే వాగ్దానం చేశాను వట్టి వాగ్దానం కాదు. అయిదవ ప్లాన్ ఫైనలైజు కాలేదు. వచ్చే సంవత్సరం టోకెన్ గ్రాంట్ పెట్టి దానిని ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇంకా ప్లాన్ ఫైనల్ డిస్కషన్ కాలేదు చెప్పిన మాటలను సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తాను అని కూడ వాగ్దానం చేస్తున్నాను. శ్రీరాములుగారు ఒక మాట చెప్పారు. ఇన్ని ప్రాజెక్టులు కడుతున్నాము. వాటర్ మేనేజ్‌మెంట్

విషయంలో మనం సరైన శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. ఆయన చెప్పినమాట నేను యిదివరకే స్టడీ చేశాను. నేను అంగీకరించాను. హరియానా పంజాబ్‌లో ఒక క్యూసిక్ ఆఫ్ వాటర్‌తో ఎన్ని ఎకరాలు యిరిగేట్ చేస్తున్నారు? మన దగ్గర ఎంత చేస్తున్నారు. మన దగ్గర మేనేజ్‌మెంట్ ఏమి లేదు. వాటర్ పొలాలలోకి వదిలినప్పుడు డ్రెయిన్‌లో పడిపోవడం, సముద్రంలోకి పోవడం జరుగుతున్నది ఇదివరకంటే దీనిమీద శ్రద్ధ లేదు. ఇదివరకు ఈ ప్రాజెక్ట్స్ చాల చౌకగా కట్టుకున్నాము. ఎకరా 500, 800 రూపాయలు మించి కాస్ట్ అయి ఉండేదికాదు. సర్ ఆర్థర్ కాటన్‌గారు కట్టినప్పుడు ఎకరానికి 50 రూపాయలు కాస్టు అయ్యేది ఇవ్వాళ క్రొత్త ప్రాజెక్ట్స్ కట్టాలంటే పర్ ఏకర్ 2000 నుంచి 3000 రూపాయలు కాస్టు అవుతున్నది. చాల కాస్టు పెరిగిపోయింది. ప్రతిచుక్క నీరు మనం సద్వినియోగం చేసుకొని ఎక్కువ మందికి లాభం కలిగేటట్లు వాటర్ మేనేజ్‌మెంట్ చేసుకోకపోతే ఈ ప్రాజెక్టుల వల్ల తక్కువమంది లాభం పొందుతున్నారు. ఎక్కువ మంది లాభం పొందడం లేదనే మాటతో నేను ఏకీభవిస్తున్నాను. ఇదివరకే గవర్నమెంట్ ఆ లైన్‌లో ఆలోచన చేసి ప్రొసీడ్ అవుతోందని తమకు మనవి చేస్తున్నాను. దీనిలో కొన్ని విషయాలు మనం బాగా ఆలోచించాలి. కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు. పెద్ద ప్రాజెక్టులు, అయిపోయినాయి. అక్కడ రైతులను బాగా ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం యున్నది. ఈనాడు ప్రతి చుక్క నీటికి విలువ యున్నది. కొన్ని రాష్ట్రాలలో కట్టుకోవాలన్నా నదులు లేవు. మన అదృష్టవశాత్తు కృష్ణా, గోదావరి వంటి నదులు ఉన్నాయి. పుష్కలమైన జల సంపద యున్నది ఇన్ని వందల కోట్ల రూపాయలు పెట్టి కట్టిన ప్రాజెక్టులలో పరితి చుక్క నీరు వినియోగించుకోకుండా వృధా చేసి సముద్రానికి వదలిపెట్టడం మంచిది కాదు. రైతులను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం యున్నది. అందుచేత కొత్త ప్రాజెక్టులు, నాగార్జునసాగర్, పోచంపాడు, హైలెవెల్ కెనాల్. కె. సి కెనాల్ యిటువంటిచోట్ల కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అని పెడుతున్నాము. ఇప్పుడు పోచంపాడులో పెట్టాము. స్టాట్యుటరీగా ఒక యాక్టు తీసుకురావలసిన అవసరం యున్నది. అది కూడ తీసుకువచ్చి ఈ నీటిని సద్వినియోగం చేయడానికి ఒక మెషినరీని యిన్‌వాల్వు చేయాలనే ఉద్దేశ్యంతో ఆప్పుడే పోచంపాడులో స్టార్టు అయినది. మిగతాది కూడా త్వరలోనే స్టార్టు కాబోతున్నది. రెండు మూడు విషయాలు గౌరవ సభ్యులు ఆలోచించాలి. మీ సహకారం కూడా కావాలి. ప్రతివారు పండినా పండకపోయినా వరి పండించాలనే ఆలోచన తప్ప క్రాపింగ్ పాట్రన్ చేంజ్ చేయాలనేది లేదు. క్రాపింగ్ పాట్రన్ చేంజ్ అయితే ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు ఎకరాలు యిరిగేటెడ్ డ్రై క్రాప్స్ పండించవచ్చు. కొన్నిచోట్ల లోకలైజేషన్ డిఫెక్టు కూడ యున్నది. ఈనాడు పెనాల్టీస్ వేశారు. అది తీసివేశారు. బాగా పల్లపు నేల వరి తప్ప రెండోది పండనిచోట తప్పకుండా దానికి నీరు యివ్వాలి, మెరకపాంతాలు నీరు పెడితే ఎవాపరేట్ అయ్యే లాండ్స్‌లో ఈ క్రాపింగ్ పాట్రన్ మారిస్తే 20 లక్షల ఎకరాలు పండించే నాగార్జునసాగర్‌లో 40 లక్షల ఎకరాలు సేద్యం చేయవచ్చు క్రాపింగ్ పాట్రన్ చేంజ్ చేసి యిరిగేటెడ్ డ్రైలో కమర్షియల్ క్రాప్స్ పండించడానికి

ఎక్కడ అవకాశం వుంటుందో అక్కడ ఈ నీటిని సద్వినియోగం చేసుకుంటే యింకా చాలా గ్రామాలకు చాల జిల్లాలకు చాలమంది రైతులకు అవకాశం వస్తుంది. క్రాపింగ్ పాట్రన్ స్టడీ చేయడానికి సిబ్బందిని వేయడం జరిగింది. కృష్ణా గోదావరి నదీ జలాల కాలువలు ఓల్డ్ డెల్టా సిస్టమ్. దానికి కూడా సబ్ డివిజన్ చేసి రిసర్వ్ చేస్తున్నాము ఈ కెనాల్స్ యివ్వాళ కాకపోతే రేపు అయినా ఒక పథకం తయారు చేసుకొని ఓల్డ్ కెనాల్స్ అంతా సిల్జ్ తీసి సిమెంట్ లైనింగ్ వేసి ప్రతి చుక్క నీరు ఎట్లా సద్వినియోగం చేయాలనే ఆలోచన ఇవ్వాళ పోచంపాడు కాలవ త్రవ్వేటప్పుడే సిమెంట్ లైనింగ్ వేస్తున్నారు పాత ప్రాజెక్టు అట్లా వీలులేదు కాలవ ఆపడానికి వీలులేదు పంట పాడు కావడానికి వీలులేదు. ఆ కాలవ కట్టివేసిన రెండు మాసాలలోనో నెల రోజుల లోనో ఆ లైనింగ్ వేయాలి. ప్రి ఫాబ్రికేటెడ్ బ్లాస్ట్ తయారు చేసుకొని అక్కడ వేసి ఆ కార్యక్రమం చేయడానికి డిపార్టుమెంట్ అప్పుడే ప్రొసీడ్ అవుతున్నది ఉత్తరోత్తర యిది ఆలోచించకపోతే ఈ ప్రాజెక్టు వల్ల మనవాళ్ళకు లాభం కలగదు, ఈ నీరు వృధా అవుతుందనే ఉద్దేశ్యం కూడ ప్రభుత్వ ఆలోచనలో యున్నదని నేను మనవి చేస్తున్నాను తమకు తెలుసు, ఇప్పుడు మన దగ్గర మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు ఎన్నో సంవత్స 12-50 p m.
రాల క్రిందట ప్రారంభించినవి, ప్లాన్‌లో డబ్బు లేక, కొన్ని కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి, ఇన్‌కంప్లీట్‌గా యీ ప్రాజెక్టు అన్నీ వుండిపోయాయి, చాలా నష్టంగా వున్నది. అందువల్ల యీ సిక్స్ పాయింట్-ఫార్ములా క్రింద వచ్చేది– సంవత్సరానికి అయిదు కోట్ల రూపాయలు యిచ్చి యీ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నీ కంప్లీట్ చేసి రాబోయే జూన్ మాసానికి కొన్ని, వచ్చే జూన్ మాసానికి అన్నీ కూడా పూర్తిచేసి, రైతులకు నీరు యివ్వాలని, వాటి క్రింద కూడా కొత్త ఆయకట్టు డెవలప్ చేయాలని, యివన్నీ కంప్లీట్ చెయ్యాలనే ఆలోచన వుంది. అట్లనే యిదివరకు ప్రారంభం చేసిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు రాబోయే రెండు సంవత్సరాలలో పూర్తిచేసి, వాటి ఫలితాలను మన రాష్ట్ర ప్రజలకు అందజేయాలనే కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకు వెడుతున్నాము అంతేగాకుండా, తమకు తెలుసు, యీవాడు మేజర్ ప్రాజెక్టు వల్ల లాభం పొందని ప్రాంతాలు ఎక్కువగా వున్నాయి. అయితే, గ్రౌండ్ వాటర్ పొటెన్షియాలిటీ మనవద్ద చాలా ఎక్కువగా వున్నది. ఈ గ్రౌండ్ వాటర్ పొటెన్షియాలిటీని బాగా వుపయోగించుకుని, దానివల్ల లాభం పొందే రైతులకు ఆ ఫలితం కలిగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తమకు తెలుసు, మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం, ఈ మధ్యనే శాసనసభ్యుడు వెంకటయ్యగారు వచ్చి మా తాలూకాలో గ్రౌండ్ వాటర్ పడుతుందేమో ఒకసారి ఆలోచించమని అంటే, నేను డిపార్టుమెంటుకు వ్రాస్తే నిన్ననే రిపోర్టు వచ్చింది డిపార్టుమెంటునుంచి, అక్కడ గ్రౌండ్ వాటర్ పొటెన్షియాలిటీ బాగా వున్నది. మనకు తెలియదు ఆ విషయం. ఆ ప్రాంతమంతా కరువుకాటకాలతో బాధపడడం జరుగుతున్నది. ఇటువంటి ప్రాంతాలు రాష్ట్రంలో యింకా ఎన్నో వున్నాయి. వాటికొరకు కూడా, మనం, ఎక్కడెక్కడయితే యీ భూగర్భ జల సంపద దొరుకుతుందో, దానిని ఏ విధంగా యుటిలైజ్ చేసుకోవాలో ఆ విధంగా

చేసుకోవాలనే ఆలోచన వుంది. లిప్టు ఇరిగేషన్ చేసుకోవాలని వుంది. దానికొరకు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనేదొకటి పెట్టి, దానిద్వారా యీ కార్యక్రమం చేయించి, దానివల్లకూడా వెనుకబడిన ప్రాంతాలకు, ఏ మేజర్ ప్రాజెక్టువల్ల కూడా లాభం కలగని ప్రాంతాలకు లాభం అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిజేస్తున్నాను.

అదేవిధంగా, యీ కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ గురించికూడా స్నేహితులు మాట్లాడారు దీనిలో—నేను ఒక్కమాట కూడా చెప్పకపోతే బాగుండదు. దీనివల్ల మన రాష్ట్రానికి నష్టం కలగకుండా చూడడానికి ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తుంది ఇంతోమాట కూడా చెప్పాలి. మనం ఒకసారి కోర్టుకు వెళ్లినతరువాత ఆ కోర్టు తీర్పువల్ల లాభంవచ్చినా, నష్టం వచ్చినా విని తీరవలసిందే. రాష్ట్రప్రభుత్వమే కోర్టు తీర్పుకు విలువ యివ్వకపోతే యింక సామాన్య మానవుడికి కోర్టు అంటే వాల్యూ ఎట్లా వుంటుంది ?

(ఇంటరప్షన్)

వారు మాట్లాడారని నేను కోర్టుకు ఎగెనెస్ట్‌గా మాట్లాడలేను. కర్ణాటక గవర్నమెంటు హౌస్‌లో కోర్టుకు వ్యతిరేకంగా మాట్లాడిందని నేను మాట్లాడలేను. అ నేను అట్లా దిగజారలేను శ్రీరాములుగారు చెప్పారు యిది మనందరి విషయం: తప్పకుండా నేను ప్రతిపక్ష నాయకులందరినీ ఆహ్వానించి, మీముందుపెట్టి, మీ సలహాలు తీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు నేను ఈ విషయం జగజీవన్‌రామ్‌గారితోగూడా మొన్న చెప్పాను. ఎంతవరకయితే కృష్ణా నది జలాల తీర్పులో క్లారిఫికేషన్సు ఫైనల్ కావో అంతవరకు గోదావరి తీసుకోవడానికి వీలులేదని నేను చెప్పాను —దానిమీద కూడ అవసరమయితే, అయిదారు రోజుల్లో మిమ్మల్ని పిలిచి, మీ సలహాలు కూడా తీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. ఇది అందరికీ కావలసిన విషయం. కామన్ ఇంటరెస్టు ఉన్న విషయం. ఈ రాష్ట్రం నష్టపడుతూవుంటే నాకు ఎంత బాధ్యత వుందో మీకూ అంతే బాధ్యత వుంది తప్పకుండా మీసలహాలు తీసుకోవడానికి నాకు అభ్యంతరంలేదు. కాని, శాసన సభలో బాధ్యతా రహితంగా, వారెవరో మాట్లాడినట్లుగా కోర్టుకు ఎగెనెస్ట్‌గా నేను మాట్లాడలేను. కోర్టుకు వెళ్లిన తరువాత నీకు నష్టం వచ్చిన, లాభం కలిగివా చచ్చినట్లు తలవంచవలసిందే. స్టేట్ గవర్నమెంటే కోర్టును ఖాతరు చేయకపోతే యిక దాని గతేమి కావాలి: కృష్ణా నదీ జలాల విషయంలో మరోమాట చెప్పాలి. వారు ఇదివరకు ఎవార్డులో చెప్పినట్లుగా యీ జూరాల ప్రాజెక్టుకు సంబంధించికూడ సర్వే చేయడానికి ప్రత్యేకంగా సిబ్బంది వేయడం జరిగింది. రాయలసీమ శాసనసభ్యులు చాలామంది కృష్ణా జలాలతో యీ కరువు కాటకాలలోనున్న రాయలసీమకు ప్రభుత్వము సహాయం చేయమని కోరడం జరిగింది. న్యాయంగా ఆ ప్రాంతానికి దీనితో ఏదయినా సహాయం చేయడానికి వీలైనంత వరకు ప్రయత్నం చెయ్యాలనే ఉద్దేశం వుంది. ఆ ఉద్దేశంతో దానికి సంబంధించికూడ సర్వే చేసి, రాయలసీమ జిల్లాలకు ఎంతనీరు యివ్వగలము, దానికి ఎంత కాస్ట్ అవుతుంది, ఏ ఏరియాకు లాభంకలుగుతుందో చూడవలసిందిగాకూడా సర్వే కొరకు ఆర్డర్స్ వేయడము

జరిగింది తప్పకుండా అదికూడా జరుగుతుందని మనవిజేస్తున్నాను. ఇక్కడే యింకో విషయం కూడ నేను చెప్పాలి, తమరు గోదావరి నదీ జలాలను స్టీల్ ప్లాంట్‌కు తీసుకువెళ్ళాలనే ఆలోచన వుంది, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసుకొనేవరకూ మనం నిద్రపోతూ కూర్చోవడం దేనికని దానికి సంబంధించికూడా వెంటనే దానికొరకు కూడ సర్వే చేయడానికి రెండు డివిజన్స్ శాంక్షన్ చేశాము. ఆ కార్యక్రమంకూడా పూర్తవుతుందని మాత్రం గౌరవసభ్యులకు నేను యీ సందర్భములో మనవిజేస్తున్నాను.

తరువాత, పవర్ ప్రాజెక్ట్స్ విషయమున్నది. తమకు తెలుసు—గతసంవత్సరం కంటే యీనాడు మన పరిస్థితి చాలా మెరుగ్గావున్నదని నేను మనవిజేస్తున్నాను ఈనాడు చాలా రాష్ట్రాలకంటే కూడ మంచి స్థితిలో వున్నాం ఎందుకంటే- యీ మధ్యన ఒకేసారి కొత్తగూడెంలో రెండు సెట్లు 200 మెగావాట్ సెట్స్ జనరేషన్‌లోకి రావడం జరిగింది. మనకు వున్న ఇన్‌స్టాల్‌కెపాసిటీలో థర్మల్ పవర్ ఎక్కువగావున్నది మనసెట్స్ అన్నీకూడా మాక్సిమమ్ జనరేట్ చేస్తున్నవి. అందువల్ల సర్‌ప్లస్ లేదుగాని యిబ్బంది లేకుండా మన రాష్ట్రం నడుస్తున్నది. అయితే మనకొక యిబ్బంది వచ్చింది మన హైడల్ ప్రాజెక్ట్సులో వాటర్ సక్రమంగా లేదు అందువల్ల పూర్తిగా కెపాసిటీని వుపయోగించుకోలేక పోతున్నాం ఆ రిజర్వాయర్‌లో సంపూర్ణంగా వాటర్ వుంటే మనం సర్‌ప్లస్ సాధించగలం. ఇవాళ సర్‌ప్లస్ కాకపోయినప్పటికి, ఇవాళ ఇన్‌స్టాల్డు కెపాసిటీ అప్‌టుడేట్- 690 మెగావాట్స్ జనరేట్ చేస్తున్నాం: మన డిమాండ్ 750 మెగావాట్స్ వరకు వున్నది. 60,70 మెగావాట్స్ డెఫిసిట్‌లో వున్నాం కాస్త జాగ్రత్తగా వాడుకుంటే ఆ యిబ్బంది లేకుండా పోతుంది మనం మొత్తం ఫేజ్డు ప్రోగ్రాంపై వెడుతున్నాం ఎందుకంటే-సెక్స్టు ఇయిర్ ఆగస్టు నాటికి లోయర్ శీలేరు తీసుకోవాలని, అదేవిధంగా కొత్తగూడెంలో థర్డు స్టేజ్ కంప్లీట్ చెయ్యాలని, నాగార్జున సాగర్‌లో పెన్‌సాక్స్ యీ కట్టారు, సంవత్సరం మూడున్నరకోట్లు పెట్టి దానిని కూడ వినియోగించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాం భగవంతుని దయ సక్రమంగా వుంటే ఔట్‌సైడ్ ది ప్లాన్ పుష్కలంగా డబ్బువస్తే శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయాలని కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా విజయవాడ, మొదలయిన కార్యక్రమాలు చాలా వున్నాయి. మనం ఫేజ్డు ప్రోగ్రాం ప్రకారం పోతున్నాం మన రాష్ట్రంలో పవర్ యిబ్బంది లేకుండా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాం. పవర్ ఎక్కడవుంటే అక్కడికి ఇండస్ట్రీస్ పిలవకుండానే వాటంతటవే వస్తాయి ఈ వాడు మద్రాసుగాని, మైసూరుగాని, హరియానా, పంజాబులలోగాని 75 పర్సెంట్ కట్. ఏ ఇండస్ట్రీయలిస్టుకూడా 75 పర్సెంట్ కట్ వున్నచోటికి వెళ్ళలేదు మనవద్దకు వచ్చితీరాలి. అది మన గొప్పతనం కాదు, మనకున్న ఫెసిలిటీయే తీసుకువస్తుందని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు —అటువంటప్పుడు పెనాల్టీస్ ఎందుకు వేస్తున్నారో చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :—వ్యవసాయ దారులపై పెనాల్టీలు వెయడ్యం లేదు. రైస్ మిల్లర్సుపై తీసివేశాము. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అన్నింటి పైన, వారికి కావలసిన పర్సెంటేజ్ ఎక్కువచేశాము, కన్‌సంప్షన్ కొరకు. ఏవో మేజర్ ఇండస్ట్రీస్‌పై -ఫెర్రో ఎలాయ్స్‌వంటి వాటిపైన వేయడం జరుగుతుందే తప్ప సాధ్యమైనంతవరకు తగ్గించాలనే ప్రయత్నిస్తున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎ శ్రీరాములు :—చిన్నచిన్న షాప్సుపైన వేస్తున్నారు.

శ్రీ జె వెంగళరావు :—ఆ విషయాలకు సంబంధించి రాజారాం గారు చెబుతారు ఇంక, మనకు ముఖ్యమైనది సింగరేణి బొగ్గు గనులు. దాని ఉత్పత్తి కూడా మనం బాగా ఎక్కువ చేస్తున్నాం. గత సంవత్సరం ఉత్పత్తి కంటే యీ సంవత్సరం ఉత్పత్తి బాగా పెరిగింది. సుమారు 24 కొత్త గనులు మనం ప్రారంభించబోతున్నాం రెండు మూడు వేల మందికి యీ సంవత్సరం అదనంగా ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఇంకా ఎక్కువ ఇవ్వబోతున్నాము. ప్రొడక్షన్ చాలా ఎక్కువ చేసుకున్నాము. రాబోయే నాలుగు సంవత్సరాలలో 12 మిలియన్ టన్స్‌కు తీసుకోబోతున్నాము. ఈ సింగరేణి బొగ్గు గనులు, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, నిజంగా మనకు భగవంతుడి వర ప్రసాదం కావలసిన డిపాజిట్స్ మనకువున్నాయి అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో ఏమన్నామంటే- మేము ఎక్కడనో ఇంటీరియర్ ఏరియాస్‌లో యీ మైన్స్ ద్వారా కోల్ ప్రొడ్యూస్ చేస్తున్నాం; ఇదంతా రైల్వే వాగన్స్‌పై మద్రాసుకో ఎక్కడికో తీసుకుపోవడం కంటే, యీ రైల్వేవాగన్ కెపాసిటీ ఎందుకు వేస్ట్ చేస్తారు; ఏగనివద్ద అయితే యీ బొగ్గు ఉత్పత్తి అవుతున్నదో ఆ గని వద్దనే థర్మల్ స్టేషన్ పెడితే అక్కడి నుంచి ట్రాన్స్ మిషన్ లైన్ మీద పవర్ సౌత్ ఇండియాకే కాదు, మహారాష్ట్రకేకాదు ఎక్కడికయినాసరే తీసుకువెళ్ళే అవకాశం వుంటుంది, ఆలోచించమని, మన ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ అయన చార్జి తీసుకున్న తరువాత, రెండు ప్రపొజెక్టును—ఖమ్మం జిల్లాలో మణుగూరు దగ్గర, రెండవది రామగుండం దగ్గర సూపర్ థర్మల్ స్టేషన్స్ పెట్టవలసినదిగా కేంద్రప్రభుత్వానికి సబ్మిట్ చేయడం జరిగింది. అది వారి ఆలోచనలో వుంది ఎందుకంటే—దక్షిణభారతదేశంలో కోల్ ప్రొడ్యూస్ చేసేది ఒక్క ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే ఈ థర్మల్ పవర్ యిక్కడ నుంచే ప్రొడ్యూస్ చెయ్యక పోతే సదరన్ స్టేట్స్ దెబ్బతింటాయనే అభిప్రాయం వారికి కలిగింది. బహుశా దీనివలన మనకు సదవకాశం కలుగుతుందని మనవిజేస్తున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషను కార్పొరేషను కొన్ని స్కీములు శాంక్షనుచేసినా, మన వారు వర్కుచేయడంలేదు, లోన్సు డ్రాచేయడం లేదు అన్నారు. ఈమధ్య కొంత యిబ్బంది వున్నమాట నిజమే. మెటీరియల్ దొరకలేదు ఇప్పుడు మెటీరియల్ దొరుకుతోంది.

1-00 p. m.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—గవర్నమెంటు సెక్యూరిటీ యివ్వడానికి కూడా లేటు అవుతోంది.

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు అదికూడా యిస్తున్నాము: తయారు చేసిన క్లస్టర్ స్కీములకు డబ్బు డ్రా చేసి, వినియోగం చేసుకొని త్వరలో పూర్తి

చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డుతోకూడా చెప్పడం జరిగింది, ఇవి కాకుండా, ట్రయిబల్ ఏరియాస్‌లో శ్రీకాకుళం, విశాఖపట్టణం తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాదు మున్నగు జిల్లాలలోని ట్రయిబల్ ఏరియాస్‌లో మినీ క్లస్టర్ స్కీములు తయారుచేసి శాంక్షను తెప్పించడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఒకటి రెండు స్కీములకు శాంక్షనుకూడా వచ్చింది. రూరల్ ఎలక్ట్రిఫికేషను కార్పొరేషను చైర్మను శ్రీ వెంకటప్పయ్యగారు కూడా యీమధ్య వచ్చిచూచారు. ట్రయిబల్ ఏరియాస్‌కు ప్రత్యేకమైన సదుపాయం చేయాలని చూస్తున్నాము మనదగ్గర ట్రాన్స్‌మిషన్ లాసెస్-చాలా హైయస్ట్ లాసెస్ వున్నాయి మొత్తం జనరేషనులోని నాలుగవ వంతు యీ లాస్‌లోనే పోతున్నది ఎంతో డబ్బు ఖర్చుచేసి జనరేట్ చేసిన పవర్ దీనివల్ల వృథా అయిపోతున్నది దానిని తగ్గించాలని చూస్తున్నాము ట్రాన్స్ మిషను లైన్సు యింప్రూవ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఇరిగేషనుకు పవర్ విషయంలో శ్రద్ధ తీసుకొంటున్నట్లే వ్యవసాయోత్పత్తుల విషయంలోకూడా శ్రద్ధ తీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను గత సంవత్సరం ఉత్పత్తి బాగా పెరిగింది యీ సంవత్సరం దీనిని యింకా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇందులో కొన్ని యిబ్బందులున్నమాట నిజం. సీజనల్ కండిషన్సు బాగాలేకపోవడం వల్ల-కొన్ని ప్రాంతాలలో వర్షాలు పడకపోవడం వల్ల పంటలు సరిగా లేకపోవడం జరిగింది మేజర్ ప్రాజెక్టుల వున్నచోట అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్పత్తిని పెంచాలి. ఎరువులు కూడా రైతులకు సకాలంలో పుష్కలంగా యిస్తే మన రైతులు బాగా పండిస్తారు. మొదటిపంట కైమములో ఎరువుల పంపిణీలో కొంత యిబ్బంది వున్నమాట నిజమే. అప్పుడు మనకు వచ్చిన సప్లయిలే చాలా తక్కువ కొత్తగా పెట్టిన డిస్ట్రిబ్యూషను నష్టంవల్ల కొన్ని యిబ్బందులుండడంవల్ల-పర్మిట్సు, కార్డుల యిబ్బంది వచ్చినప్పుడు కలెక్టరులనే స్వయంగా చూచి యివ్వమని వారికి పవర్సు యిచ్చాము అవసరమైన మార్పులు చేసి జిల్లాలలో ఎక్కడ అవసరమైతే అక్కడ యివ్వమని చెప్పాము. రెండవపంట విషయంలో-మనం పెద్ద రబీ ప్రోగ్రాం తీసుకున్నాము. మామూలుగా పండించే రెండవ పంట కంటే 8 లక్షల ఎకరాలలో రెండవ పంట పండించడానికి నాగార్జునసాగర్, కృష్ణా, గోదావరి డెల్టాల క్రింద-కార్యక్రమం తీసుకున్నాము. ఈ సంవత్సరం దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే వ్యవసాయోత్పత్తులలో మనది నం 1 రాష్ట్రంగా రావాలని పంజాబును కూడా కొట్టేసి మనం రావాలని ఛాలెంజింగ్‌గా కార్యక్రమం తీసుకొని చేస్తున్నాము. డిపార్టుమెంటులలో కొన్ని లోపాలున్నా, బాగా పనిచేస్తున్నాయి. రైతులు కూడా బాగా పండిస్తున్నారు. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు గోదావరి డెల్టాలో ఇదివరకెప్పుడూ లేనంతగా ధైర్యం చేసి, ముమారు రెండు లక్షల ఎకరాల ఎడిమనల్ ఏరియా రెండవ పంటకు యిచ్చాము. ప్రతి ఎకరానికి 8 ఎస్, ఫర్టిలైజరు సప్లయి చేస్తామని చెప్పాము, వాగ్దానం చేసిన ప్రకారం యిస్తున్నాము. రైతులు బాగా పండిస్తున్నారు. రబీ ప్రోగ్రాం జయప్రదంగా సాగుతున్నది. మనం పర్ ఫార్మెన్సుతో సెంట్రల్ గవర్నమెంటును కన్విన్స్ చేయాలి తప్ప వట్టిమాటలతో కాదు. క్రిందటి

సంవత్సరం ఎరువులు కావాలంటే వారు మొండితనంగా ఉన్నారు. కాని తరువాత రెండవ పంటకు అడిగినంత యిచ్చారు. రేపు రాబోయే సీజనుకు రెండు లక్షల టన్నులు యివ్వడానికి ఆర్డర్సు సిద్ధంగా వున్నాయి దేశంలో ఫైయ్యస్ట్ ఎలాట్‌మెంటు మన రాష్ట్రానికి రెండు లక్షల టన్నులు యిచ్చారు. రైతుకు సులువుగా ఎరువులు దొరికే విధంగా చేయాలని, రిజిడ్‌గా వుండకుండా యివ్వాలని చూస్తున్నాము. వ్యవసాయ మంత్రిగారితో కూడా చెప్పాను ఎరువులు బ్లాక్ మార్కెటులోకి పోకూడదు రైతు ఎక్కువమంది దగ్గరకు తిరగనక్కరలేకుండా, సులువుగా ఎరువుతీసుకొనే పద్ధతి వుండాలని చూస్తున్నాము కొన్ని మిక్స్చర్సు సూపర్ ఫాస్ఫేటువంటి దానిని ఫ్రీ మార్కెటు చేస్తే బాగుంటుందా, గవర్నమెంటు కంట్రోలు వుంచే బాగుంటుందా అనేది అనుభవం దృష్ట్యా వ్యవసాయ మంత్రిగారు ఆలోచిస్తున్నారు రాబోయే పంటకు రైతులకు యిబ్బంది లేకుండా అందేటట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. గౌరవ సభ్యులు దయచేసి వ్యవసాయమంత్రిగారికి సలహాలు యిస్తే అమలు చేయడానికి అభ్యంతరం ఉండదని మనవి చేస్తున్నాను.

కాటన్ ప్రొయింగ్ ఏరియా ఎక్కువగా పెరిగిందని వెంకటరత్నంగారు చెప్పారు. ప్రభుత్వ సహాయం లేకుండా రైతులే స్వయంగా రిస్క్ తీసుకొని పెట్టుబడి పెట్టి లాంగ్ స్టేపిల్ కాటన్ గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఎక్కువగా పండించారు మార్కెటింగులో వున్న యిబ్బందులవల్ల ధరలు పడిపోయి, రైతులు దెబ్బతినే ప్రమాదమున్నది ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఇదివరకు ఫ్యాక్టరీల మీద ఆరు వారాలకంటే ఎక్కువ కాలం ప్రతి కొనకూడదని రెస్ట్రిక్షను వుండేది. ఇప్పుడు దానిని రిలాక్సు చేయించి మూడు మాసాల వరకూ కొనే విధానాన్ని పెట్టడం జరుగుతున్నది. కాటన్ కార్పొరేషను మార్కెటులోకి రావాలని, గుంటూరు మీటింగులో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీ పిండేగారితో కూడా చెప్పడం జరిగింది. రేపు చిలకలూరిపేట కూడా వారు వస్తున్నారు. మన అగ్రికల్చరు మినిస్టరుగారు వెడుతున్నారు రైతులకు న్యాయమైన ధర రావాలి. రైతులకు పంట పడిపోయి, మిడిల్‌మాన్‌కు లాభం రాకుండా హోల్‌సేల్ సీజనులోనే రైతులకు న్యాయమైన ధర వచ్చేటట్లు చేయాలి. నేను జస్టీసన్ కాంగారికి కూడా వ్రాశాను. చెప్పాను. మన వ్యవసాయ మంత్రిగారు కూడా యీ విషయంలో శ్రద్ధ తీసుకొంటున్నారు. రైతులకు దెబ్బతగలకూడదనేది ముఖ్యమైన విషయం. ఒక్క సంవత్సరం దెబ్బతగిలిందంటే ఇక ఆ ఏరియా అంతా పంట పడిపోతుంది. అట్లా పడిపోకుండా కాపాడాలని ప్రభుత్వం కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను.

దక్షిణాది రాష్ట్రాలలో పొగాకు పండించేవారు మన రాష్ట్రంలోనే ఎక్కువ వున్నారు వారికి కూడా నష్టం కలుగకుండా చేయాలి. దురదృష్టవశాత్తు ఒకటి రెండు కంపెనీల చేతులలోనే దీని మానాపలి వుంది. ఐ.ఎల్.టి.డి. కంపెనీ మానేజిమెంటును పిలిచి రైతులకు సమంజసమైనధరలు యిచ్చేటట్లుగా మాట్లాడడం

జరుగుతున్నది. గత సంవత్సరం కూడా యిట్లా మాట్లాడినాము. ఈ సంవత్సరం కూడా మాట్లాడి వర్జినియా టుబాకో గ్రోయర్సుకు యిబ్బంది లేకుండా చేయాలని ఆలోచన చేస్తున్నాము. ఇది కాంప్లికేటెడ్ యిస్యూ కాబట్టి మేనేజిమెంటుతో కూడా ఆలోచించి చేయాలని చూస్తున్నాము.

వ్యవసాయం గురించి మాట్లాడేటప్పుడు ప్రొక్యూర్ మెంటు, లేవీ గురించి కూడా మాట్లాడాలి. ఈ విషయంలో చాలా మంది సభ్యులు కోపంగా కూడా మాట్లాడినారు సహజమే. కోపంగా మాట్లాడినా, సంతోషంగా మాట్లాడినా యిందులో రెండు వాదనలున్నాయి. ప్రొక్యూర్ మెంటు చేయవద్దు, లెవీ పుచ్చుకోవద్దు. బియ్యం మార్కెటులో చౌకగా యివ్వాలి అంటారు ఇది ఎట్లా వీలవుతుంది? ప్రొక్యూరుమెంటు లేకుండా, లెవీ పుచ్చుకోకుండా, బియ్యం ఎట్లా యివ్వగలుగుతాము? అవతలిపక్షంవారు నెలకు 80 కె. జి ల బియ్యం యివ్వాలని ఆమరణ నిరాహారా దీక్ష-సత్యాగ్రహం చేశారు.

(శ్రీ ఎం. ఓంకార్ :—ధాన్యం వున్నవారి నుంచి తీసుకోమంటున్నాము.

(శ్రీ పి సన్యాసిరావు :—పెద్దవారిని వదలిపెడుతున్నారు, పేదవారిమీద అమలు చేస్తున్నారు

(శ్రీ కె. వెంగళరావు :—ప్రొక్యూర్ మెంటు విషయంలో కూడా జాగ్రత్తగా వుండాలనీ, లెవీ యిచ్చిన రైతులను తిరిగి బాధ పెట్టకూడదని ఉన్నది. బాగా పండించిన ప్రాంతాలలో రైతులనుంచి-ప్రొక్యూసరు నుంచి కూడా తీసుకోవాలి. (శ్రీకాకుళం, వైజాగు మున్నగు కరువు కాటకాలున్న ప్రాంతాల గురించి కొందరు చెప్పారు. అటువంటిచోట్ల కొంత కన్సిడరేషను వుంటుంది, రిజిడ్‌గా వుండి రైతులను బాధపెట్టవద్దని కలెక్టరుకు చెప్పాము. వరంగల్లు విషయం కూడా నాదృష్టికి వస్తే కలెక్టరుతో మాట్లాడి, చెప్పాను కానీ, కొంతమంది రైతులను అనవసరంగా రెచ్చగొట్టుతున్నారు, నాకు తెలుసు లెవీ యిచ్చిన తరువాత రైతులను యిక బాధపెట్టకూడదనే నా అభిప్రాయం కూడా. కానీ సామాన్య-రైతుల పేరుతో వందల, వేల క్వింటాల్సు ధాన్యం నిలవ వేసిన వారిని ఎట్లా వదలాలి? సామాన్యంగా కళ్లాల కాలంలో, కుప్పలు కొట్టేటప్పుడు ధాన్యం ధరలు తగ్గడానికి అవకాశం వుంటుంది. అప్పుడు మార్కెటులో బియ్యం ధర పడిపోతుంది. కానీ యీ సంవత్సరం అట్లా ఎందుకు పడలేదో ఒక్కసారి వారిని ఆలోచించమని కోరుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :—హోర్డర్సును యీ ప్రభుత్వం రక్షిస్తోంది. కళ్లాల కాలంలో ధర పడలేదని ముఖ్యమంత్రి గారంటున్నారు కానీ పడిపోయింది...

(శ్రీ కె వెంగళరావు :— డిసెంబరు, జనవరి నెలల్లో గవర్నమెంటు లేటుతో పాటు పడిపోవాలి కదా, ఎందుకు పడలేదు? హోర్డింగ్ ఎక్కువై వది. 1-10 p.m.
డిసెంబరు, జనవరి నెలల్లో కూడా రు. 2-50, 3-00 లు తెస్తోంది తీరా మార్కెటులోనికి ఫ్రీగా రావడం లేదన్నమాట. ఈ ధరను తగ్గించాలి. ధర తగ్గకపోతే ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా లాభం లేదనే ఉద్దేశంతోనే మేము

ఉన్నాం సాధారణంగా డిసెంబరు, జనవరి నెలల్లో హైదరాబాదు, విశాఖపట్నం వంటి చోట్ల తప్ప ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో బియ్యం ఇచ్చే వారం కాదు ఈ సంవత్సరం ఈ నెలల్లో కూడా 30 వేల టన్నుల వరకు మార్కెటులో రిలీజ్ చేశాము అంతే కాకుండా ధరలను కంట్రోల్‌లు చేయాలనే ఉద్దేశంతో అధికంగా నిలవ పెట్టుకున్న వారినుంచి ధాన్యం తీసుకుంటాము, ప్రభుత్వానికి ఇవ్వకపోతే మార్కెటులో అమ్ముకోండి—

(శ్రీ పి. జనార్దన్ రెడ్డి (కమలాపూర్).— అది కూడా పట్టణాలకే పోతుంది. గ్రామాలలో తినడానికి తిండే ఉండదు

(శ్రీ జె. వెంగళ రావు.—హుజూరాబాదులో పండేది ఎంత? ఇచ్చేది ఎంత? పుష్కలంగా పండేచోట్ల విషయం అక్కడ కూడా పెద్ద రైతులు హోర్డింగు మొదలు పెట్టారు. మిల్లర్లు రైతుల పేరుతో కొని హోర్డు చేస్తున్నారు వంకా సత్యనారాయణగారికి తెలుసును. ఫ్రీ మార్కెటులోనైనా అమ్ముకోండి అని చెబుతున్నాం మార్కెటుకు వస్తే మిల్లర్లనుంచి కొంత తీసుకొని మిగితాది మార్కెటులో ఉన్నా ధర పడుతుందనే ఉద్దేశంతో ఈ సలహా చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తరువులు కూడా తీసుకువచ్చాం. ఇంప్లిమెంట్ చేసే టప్పుడు చేస్తాం పెద్ద వారు స్టాక్స్ డిక్లేర్ చేయవలసిన అవసరం వస్తే దానిని ఇంప్లిమెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదు.

(శ్రీ సి. వి. కె రావు —అన్నీ బాగానే చేస్తున్నాం అంటున్నారు ప్రజలు కొనుక్కోడానికి వెడుతుంటే రు. 8 లు పెట్టి కొనుక్కోవలసి వస్తున్నది

(శ్రీ జె వెంగళరావు —పేద వారి సంగతి మేము ఆలోచిస్తాం. వారికి మేము ఇస్తాం. మీరు కొనుక్కున్నా ఫరవాలేదు.

(శ్రీ సి వి. కె. రావు.—రు 8 లు పెట్టి ఇప్పుడే కొనుక్కుంటున్నారు కదా.

(శ్రీ జె. వెంగళరావు:—దానిని తగ్గేట్లు చేయడానికే ప్రయత్నం.

(శ్రీ ఎ. (శ్రీరాములు:—రెండు నెలలుగా వార్నింగ్ ఇస్తున్నారు. చివరకు హోర్డింగ్ కనిపించని పరిస్థితి వస్తుంది. మీరు తీసుకొనే యాక్షన్ తొందరగా ఎందుకు తీసుకోరు?

(శ్రీ జె. వెంగళరావు.—మార్కెటుకు ఎక్కువగా వచ్చేట్లు చేయడానికి—

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి —రూ. 1-40 లకు అమ్ముతామని క్రితం సమావేశంలో అన్నారు

(శ్రీ సి. వి. కె. రావు:—దానిని ఇప్పుడు మార్చుకున్నారు. ధర్మంగా ఉందా?

(శ్రీ జె. వెంగళరావు:—ప్రొక్యూర్‌మెంటు ధర పెంచాము కనుక ఇప్పుడు అది రూ. 1-65 లు ఐనది.

(శ్రీ వంకా సత్యనారాయణ:—మార్కెటు రేటునే చవక దుకాణాలలో పెడితే ఎట్లా? డైరక్టుగా ఎందుకు ప్రొక్యూర్ చేయరు?

శ్రీ జె వెంగళరావు.—కంప్లీట్‌గా ప్రభుత్వం ప్రొక్యూర్ చేస్తే డిస్ట్రి బ్యూషన్ కూడా తీసుకోవాలి. ప్రభుత్వం అందుకు సన్నిద్ధమై లేదు. అట్లా కాకుండా చేస్తే ప్రజలు తిండిలేకుండా చచ్చిపోతారు.

శ్రీ సి వి. కె. రావు —మీ సూచన సఫలీకృతం కావాలి కదా

శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వం అంత రెస్పాన్సిబిలిటీ తీసుకోవలసిన అవసరం మనకు ఇక్కడ రాలేదు. కేరళలో వస్తే వచ్చి ఉండవచ్చును.

శ్రీ ఎమ్. ఓంకార్ —అవసరం లేదంటారా? చేతకాదంటారా?

శ్రీ జె. వెంగళరావు —అవసరంలేదు. అవసరమైతే చేతనవుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :—అస్సాంలో ప్రజలు చచ్చిపోయారా?

శ్రీ జె వెంగళరావు —ఆకతో బాధపడేవారికి అన్నపూర్ణకు సంబంధం లేదు. ప్రభుత్వంకూడా ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకుని సాధ్యమైనంతవరకు ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నది. ప్రొక్యూర్మెంటు సిస్టంలో ప్రొడ్యూసర్ లెవీ కలెక్టు చేయడానికి జిల్లాలలో చెక్ పోస్టులు పెట్టి మూవ్‌మెంట్ స్టాప్ చేయడం జరిగింది. జిల్లాలలో ఫ్రీ మూవ్‌మెంట్ లేనందువల్ల ఇబ్బంది వచ్చినది 7వ శాతం ప్రొక్యూర్మెంట్ వచ్చింది కనుక జిల్లాలలో మూవ్‌మెంట్ ఫ్రీ చేశాము. ఇబ్బడు ఇబ్బంది తగ్గుతుంది. ధరలు పడిపోయేట్లు చేయడానికి చర్య తీసుకుంటాము. 15-20 రోజులలో బియ్యం ధరలు తగ్గుతాయని విశ్వసిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—చూద్దాం.

శ్రీ సి. వి. కె రావు :—15 రోజులు ఎందుకు? రేషనల్ అప్రోచ్ ఏదైనా ఉందా?

శ్రీ జె వెంగళరావు —చూద్దాం. తమకు తెలియని విషయం కాదు. వ్యవసాయంతో పాటు డెయిరీ డెవలప్‌మెంటు మీద పశు పోషణ మీద ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తున్నాం డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ అని పెట్టి కావలసిన నిధులు ఇచ్చి కాటిల్ డెవలప్‌మెంటు మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము. మన రాష్ట్రంలో ఇదివరకే చిన్న తరహా రైతులకు సహాయం చేసే ప్యాకెట్లు నాలుగు జిల్లాలలో తీసుకున్నాము. ఇప్పుడు దీనిని 12 జిల్లాలలో ఇంప్లిమెంటు చేసి చిన్న రైతులను అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. వారికి బాంకులనుంచి ఎక్కువ క్రెడిట్ ఫెసిలిటీ వచ్చే కార్యక్రమం తీసుకుంటున్నాము. మన రాష్ట్రంలో ఐదు జిల్లాలలో డ్రాట్ ప్రోన్ ఏరియాలకు సంబంధించిన స్కీము ఉంది. వరల్డ్ బాంకు స్కీం అనంతపురం జిల్లాలో ఒకటి శాంక్షన్ ఐనది. ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరును కూడా వేసాము. పెద్ద కార్యక్రమం తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను. ఇక మన రాష్ట్రానికి అన్నింటి కంటే ముఖ్యమైనవి పరిశ్రమలు ఎక్కడ పవర్ జనరేషన్ ఎక్కువగా ఉంటుందో అక్కడే పరిశ్రమలు బాగా వస్తాంటాయి. మన

రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం బాగా వచ్చిందని చెప్పడానికి సంతోషిస్తున్నాం. ఇదివరలో ఒక వాదన ఉండేది హైదరాబాదు విశాఖపట్నం చుట్టు ప్రక్కలే అన్ని పరిశ్రమలు వస్తున్నాయి తప్ప జిల్లాలలో రావడం లేదని. మన రాష్ట్రంలో కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు పెడితే 50 శాతం సబ్సిడీ వస్తుందని కొన్ని ప్రాంతాలు డిక్లేర్ చేసి ప్రతి జిల్లాలోను రెండు మూడు పెద్ద పరిశ్రమలు పెట్టాలని కార్యక్రమం తీసుకున్నాం. ఐ. డి. సి. ఇతర సంస్థల ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు నాలుగున్నర కోట్లు రూపాయిలు ఇచ్చి కార్యక్రమాలు తీసుకుంటున్నాము. ఐ డి. సి. ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ ప్రాజెక్టులు పెట్టేది పట్ సూత్ర కార్యక్రమం క్రింద సమాచారం ఇచ్చాను. వెనుకబడిన జిల్లాలలో పరిశ్రమలు పెట్టే విషయంలో పని ప్రారంభం కావడం మాత్రమే కాదు, కొన్ని పరిశ్రమలు పూర్తి డక్షన్‌లోనికి కూడా వచ్చాయని మనవిచేస్తున్నాను. అగ్రో బేస్డు పరిశ్రమలు మనకు ఎక్కువగా కావాలి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్స్ ఎక్కువగా పెట్టాలి. వెనుక బడిన పాంతాలలో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలంటే వ్యవసాయ రంగం మీద ఆధారపడిన జనాభాలో కొంత శాతం పరిశ్రమలలోనికి తరలించకపోతే తలసరి ఆదాయం పెరుగదనే ఈ కార్యక్రమం తీసుకున్నాం. మంచి ప్రోత్సాహంగా ఉంటున్నది. మన రాష్ట్రంలోని వారేకాక ఇతర రాష్ట్రాలలోని వారు కూడా ముందుకు వస్తున్నారని మనవిచేస్తున్నాను చక్కెర ఫాక్టరీలు విషయం వంకా సత్యనారాయణగారు చెప్పారు. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ప్రవేటు చక్కెర మిల్లులు, సహకార చక్కెర మిల్లులు, ప్రభుత్వ రంగంలోని బోధన్ ఫాక్టరీ బాగా క్రష్ చేసిందని చెప్పడానికి సంతోషంగా ఉంది. వంకా సత్యనారాయణగారు జాతీయం చేయడం గురించి చెప్పారు. నేను పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ తీర్మాణం పాస్ చేసాం. మేముకూడా ఒప్పుకున్నాం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలంటే వారు నిర్ణయం తీసుకోలేదు కొంతమంది అటూ, కొంతమంది ఇటూ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలంటే వనరులు కావాలి. ఈ వేళ 14 చక్కెర ఫాక్టరీలకు లైసెన్సులు వచ్చినవటికి డబ్బు లేక పెట్టడానికి వీలు లేదు. వచ్చిన లైసెన్సులే ఉపయోగించుకోలేకుండా ఊరికే జాతీయం అంటూ పరుగెత్తితే ప్రయోజనం ఏమిటి? జాతీయం చేయడానికి ఐదు నిమిషాలు పట్టదు. ఇక్కడ చట్టం చేస్తాం. ఆర్థిక స్థోమతు కావాలి ఇరిగేషన్, పవర్ వెల్ఫేరు కార్యక్రమాలకే డబ్బు లేక పోతున్నప్పుడు ఇటువంటి వాటికి పరుగెత్తితే తప్పకుండా ఫేయిల్ అవుతాము. మనకు వచ్చిన లైసెన్సులు సద్వినియోగం చేసుకుని తరువాత జాతీయం వైపు పోవాలి.

శ్రీ వంకా సత్యనారాయణ :—మేము చెప్పింది చేస్తే డబ్బు వస్తుంది. అన్ని లైసెన్సులు ఉపయోగించుకోగలుగుతారు.

(శ్రీ జె. వెంగళరావు —పశ్చిమ గోదావరి గుండుగొలనులో చక్కర ఫాక్టరీ ఈ సంవత్సరమే క్రషింగ్‌కు వచ్చింది. వచ్చే సంవత్సరం బాగా వస్తుంది. వచ్చే సంవత్సరం కడప, రేణిగుంట, విశాఖపట్నం జిల్లాలలో క్రషింగ్‌కు వస్తాయి లై సెన్సులు సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచిస్తున్నాం. షుగర్ ఫ్యాక్టరీలు ఎక్కడ వచ్చినా అవకాశం తీసుకుంటున్నాం. మూడు నాలుగు లై సెన్సెస్‌కి పెట్టించడం జరిగింది. మిరియాలగూడెంలో కార్యక్రమం 1-20 p m. ప్రారంభం అయినది; మెషినరీకి ఆర్డర్సు ప్లేసు చేశారు, పోచంపాడు ఏరియాలో పెట్టబోతున్నారు ఖమ్మంలో పాలేరుఏరియాలో పెట్టబోతున్నారు మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపురం దగ్గర పెట్టడానికి లైసెన్స్ వచ్చింది, నాలుగు లై సెన్స్‌లను నిజాం షుగర్ ఫాక్టరీవారు సద్వినియోగం చేసి ప్రొడక్షను పెంచు చేయాలి ఎందుకంటే మంచి ఎక్స్‌పోర్టు బాగా వచ్చింది. సౌది అరేబియా కంట్రీస్, ఆయిల్ కంట్రీస్‌లో షుగరుకి సిమెంటుకి డిమాండు పెంచుగా వుంది ప్రొడక్షను ఎక్కువ చేస్తే కంట్రీకి లాభాలు వస్తవనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున తీసుకుని పెళ్లాలి. కేంద్ర ప్రభుత్వంవారు యిదివరకు కాస్త అమమానించినప్పటికీ వున్న వాటిని ఎక్స్‌పాన్షన్ చేయడంతోపాటు క్రొత్త వాటికి కూడా ప్రేత్సాహం లభిస్తున్నది. ఈ ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ వల్ల రైతులకు లాభం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతూ లై సెన్సులను సద్వినియోగం చేస్తున్నది

(శ్రీ సి. వి కె. రావు :—ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీలను ఎక్కువ చేస్తున్నది, ప్రజలకు చక్కెర ఏమైనా దొరుకుతున్నదా అనే సమస్య గమనించారా ?

(శ్రీ జె వెంగళరావు :— రావుగారు ఎందుకు తొందరపడుతున్నారు వారు గవర్నరుగారిని మాట్లాడనీయలేదు. వారు మాట్లాడుతున్నంత సేపూ మాట్లాడారు. నన్ను మాట్లాడనీయండి. (నవ్వులు) సిమెంటు ఫ్యాక్టరీస్ విషయంలో శ్రీనివాసుల్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు. దానికి నేను జవాబు చెప్పాను సిమెంటు కార్పొరేషన్‌కి 5 లై సెన్సెస్ వచ్చినవి మొత్తం. రెండు మధ్యప్రదేశ్‌లోను మూడు ఆంధ్రప్రదేశ్‌లో వచ్చినవి. వారికి యీ సంవత్సరం బడ్జెటులో ప్రొవిజన్ లేకపోవడంవల్ల మన రాష్ట్రం ఒకదానికే మెషినరీకి ఆర్డరు ప్లేసు చేసినారు. పాయ్‌గారు వచ్చినప్పుడు చెప్పాను. తప్పకుండా చేస్తారు. సిమెంటు ఫ్యాక్టరీలు ఎక్కువ కావాలి. ప్రయివేటు సెక్టారులో ఉన్నదానికి లైసెన్సెస్ కావాలని క్యాబినెట్ డెసిషన్ తీసుకుంది. ఫ్యాక్టరీస్‌కి ఏప్రిల్‌లో మెషినరీకి ఆర్డరు చేశారు అని పాయ్‌గారు చెప్పారు. నిన్న మనవిచేశాను. ఇవి కాకుండా మన రాష్ట్రంలో ప్రయివేటు సెక్టారులో 8 లైసెన్సెస్ ఎక్కువగా వచ్చినవి. ఎం. జి. బ్రదర్స్‌కి రాయలచెరువు అనే చోట, కాడప్పత్రిలో యింకోప్రయివేటు ఫ్యాక్టరీ వచ్చింది. చాలా కాలంమంచి, ఎదురుచూస్తున్న వైట్ సిమెంటు ఫాక్టరీ నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో పులికాట్ లేక్ దగ్గర లైసెన్సు కేంద్రప్రభుత్వం మంజూరు చేసినది అదికూడా

త్వరలో ప్రారంభం కాతుందని మనవిచేస్తున్నాను. కెమికల్స్ ఇండస్ట్రీస్ కూడా మన దగ్గర ఉత్పత్తి అయే కాటన్ ఉపయోగపడుతుంది. కెమికల్స్ లైసెన్సులో యిదివరకు ప్రభుత్వం కొంత ఆలస్యం చేసినప్పటికి ఈనాడు ఉన్న వాటికి ఎక్స్‌పాన్షన్ యిడ్వడం క్రొత్త కెమికల్స్‌కి లైసెన్సు యివ్వడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. కోఆపరేటివ్ సెక్టారులో స్పిన్నింగ్ మిల్స్ పెడితే యిక్కడ ప్రత్తి యిక్కడనే వినియోగించడానికి వీలుంటుందని ప్రభుత్వం ముందుకు వెళుతుంది శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతం అక్కడ నౌపాడ ప్రాంతంలో సాల్ట్ ఉత్పత్తిచేయడమే కాకుండా సాల్ట్ బేస్డ్ కాస్టిక్ సోడా యిండస్ట్రీస్, లేబర్ ఓరియంటెడ్ యిండస్ట్రీస్ డైరెక్టుగా కొన్ని వేలమందికి ఉద్యోగవసతి కల్పిస్తుంది సాల్ట్ ఉత్పత్తి, సాల్టు బేస్డ్ కాస్టిక్ ప్లాంటు శ్రీకాకుళం నౌపాడ ప్రాంతంలో లైసెన్సు వచ్చింది కార్యక్రమం ప్రారంభం కాతుందని చెప్పడానికి సంతోషం. జ్యూట్ ఫ్యాక్టరీకి సాలూరులో మెషినరీ ఆర్డరు చేశాము. త్వరలోనే కార్యక్రమం ప్రారంభం కాతుంది పేపరు ప్లాంట్స్ రాజమండ్రి పేపరు మిల్లును సిర్పూరు పేపరు మిల్లును ఎక్స్ పాన్షన్ శాంక్షను చేయడమే కాకుండా రెండు ఎక్స్‌ట్రాగా లైసెన్సు యివ్వడం, కర్నూలు దగ్గర టి.జి.ఎల్. గ్రూపు జాయింట్ వెంచరుగా మెషినరీ ఆర్డరు చేయడం జరిగింది 86 కోట్ల రూపాయలతో కర్నూలులో తుంగభద్రనది ఒడ్డున ఫ్యాక్టరీ పెట్టడానికి నిర్ణయం జరిగింది. 18 మాసాలలో లేక రెండు సంవత్సరాలలో ప్రొడక్షనుకు వస్తుంది. అది కూడా వస్తుంది. న్యూస్ ప్రింట్ తయారుచేసే ఫ్యాక్టరీ భద్రాచలం దగ్గర ఇండియన్ టుబాకో కంపెనీ జాయింటు వెంచరుతో సుమారు 60 కోట్ల రూపాయల ప్రాజెక్టు క్లియరెన్సు అయినది సైటు సెలెక్టు అయినది. త్వరలోనే ప్రారంభం కాతుంది న్యూస్ ప్రింట్ తయారు చేయడానికి 60 కోట్లు యిన్వెస్టుమెంటు జరిగింది. ఎందుకోసం మనవి చేస్తున్నానంటే అన్ని జిల్లాలలో—ఒక జిల్లాలోనే కాకుండా అన్ని జిల్లాలలో కార్యక్రమం తీసుకుని అన్నీ చేయాలని చూస్తున్నాం. ఈ మధ్య రాజమండ్రి దగ్గర మినీ పేపరు ప్లాంటు స్టార్ట్ మీద తయారు చేసేది కోటి రూపాయలది శంకుస్థాపన చేయడం జరిగింది. నంద్యాలలో చేస్తున్నాం. లెదర్ ఇండస్ట్రీస్ కాగు చేయాలని చూస్తున్నాం ఎందుకోసం అంటే ఇట్ ఈజ్ ఎ గోల్డ్ మైన్. ఇంతవరకు మదరాసుకి మన దగ్గర నుంచి హైడ్స్ అండ్ స్కిన్స్ ఎక్స్‌పోర్టు కావడం వారు ఎక్కువ లాభం పొందడం మన చర్మకారులు నిరుద్యోగులుగా ఉండడం జరుగుతూ వచ్చింది. లెదర్ ఇండస్ట్రీయల్ డెవలప్ మెంటు కార్పొరేషను ప్రతి జిల్లా కేంద్రంలో పెట్టాలనే తలంపుతో మొదట వరంగల్లులోను హైదరాబాదులోను పెట్టాం. ఇతర చోట్ల వేలాది మంది చర్మకారులకు ఈ కార్యక్రమం పని యివ్వడమే కాకుండా, ఈ పరిశ్రమ ఎక్స్‌పోర్టు ఓరియంటెడ్ పరిశ్రమ. దీనిని కాగు చేయడానికి విజయనగరంలో రాజగోపాల రావు అనేటటువంటి టక్కోక్రాట్ కోటి రూపాయల జాయింట్ వెంచరుగా పని ప్రారంభం అయిందని మనవి చేస్తున్నాను. 18 నెలల్లో యిది ప్రొడక్షనుకు వస్తుంది. విజయనగరం దగ్గర. మహబూబ్‌నగర్ జిల్లాలో షాద్‌నగర్ ఏరియాలో పార్టిస్ సెలెక్టు అయినారు. వీరు ఫ్యాక్టరీ చాలకాలం నుంచి వెండింగులో

ఉంది డన్‌లప్ కంపెనీతో కార్పొరేషను తరఫున చీఫ్ సెక్రటరీ ఇంగ్లండు వెళ్లి సైను చేశారు. వజీరు సుల్తాన్ జాయంటు వెంచరుతో మంగళగిరి దగ్గర వర్కు ప్రారంభం చేయడానికి వర్కు ప్రొసీడు అవుతుంది ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ కాకినాడ దగ్గర పా వ్యాలెస్‌తో ఫైనల్ స్టేజి రాలేదు. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఏ స్టేజిలో ఉందో చెప్పలేము.

(శ్రీ సి. వి. కె. రావు — ఇది అయిపోతుందని వాగ్దానాలు చేశారు. ఇప్పుడు అనుమానాలు వెలిబుచ్చుతున్నారెందువల్ల ? శరీన్ అడ్వయిజరుగా ఉన్నప్పుడు .

(శ్రీ జె. వెంగళరావు —రావద్దంటారా ? రమ్మంటారా ? దీనిని తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం

(శ్రీ సి వి కె. రావు :—పార్లమెంటు సభ్యులు గొప్పలు చెప్పుకుంటే మీరు వెనుకనుంచి సేబటేజి చేస్తున్నారెందువల్ల ?

(శ్రీ జె. వెంగళరావు — సేబటేజి ఏమీ లేదు. అది రావడానికి ప్రయత్నం చేస్తున్నాం

(శ్రీ కుడుపూడి ప్రభాకరరావు —పోర్టు డెవలప్ చేస్తే తప్ప ఈ ఫ్యాక్టరీ రాదు.

(శ్రీ జె వెంగళరావు —పోర్టు డెవలప్‌మెంటు సెంట్రల్ సెక్టారులో వస్తుంది. ఫస్టు స్టేజికి 8 కోట్లు కావాలి దాని కోసం ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులకు బాగా తెలుసును. గబుక్కున వాగ్దానం ఎట్లా చేయగలను.

Sri C. V K. Rao —Are you assuring this House that that project will come out ?

Sri J. Vengal Rao :— Certainly. I am an optimist, not a pessimist. It is an important project ; it may cost Rs. 200 crores అట్లాగే రామగుండంలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ అడ్వాన్స్‌డ్ స్టేజిలో ఉంది త్వరలో ప్రొడక్షనుకి వస్తుంది. ఈ మధ్య చూసి కూడా వచ్చాను.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నేను చెప్పిన దానిగురించి చెప్పలేదు.

(శ్రీ ఎ. (శ్రీరాములు .— అనెంప్లాయిమెంటు గురించి చెప్పలేదు.

(శ్రీ జె. వెంగళరావు :— ఇవన్నీ అనెంప్లాయిమెంటు సాల్వ్ చేయడానికి కాకపోతే మరెందుకు ? సింగరేణి కాలిరీస్‌లో మూడు నాలుగు వేలమందికి ఎంప్లాయిమెంటు దొరుకుతుంది. పరిశ్రమలు అనెంప్లాయిమెంటు తొలగించడానికి కాకపోతే తమాషాకు పెడుతున్నామా ? అన్నింటి కంటె ముఖ్యమైనది లాండ్ సీలింగ్ ఆక్టు జనవరి ఒకటవ తేదీనుంచి నోటిఫై చేశాము ఫిబ్రవరి 28వ తారీఖు వరకు రిటర్న్సు ట్రిబ్యునలుకు సబ్‌మిట్ చేయమన్నాము. మొన్న ఒకసారి మనవి చేశాను. ఎవరి దగ్గరా సర్టిఫికేటు కోసం కాదు కాని రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంలో వెనక్కు వెళ్లే సమస్య లేదు. తు. చతప్పకుండా అమలు పరుస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .. నేను చెప్పింది ఒక మినిస్టరు పోయి కలెక్టరు తీసుకోవలసిన గార్డ్ ఆఫ్ ఆనర్ సెల్యూట్ తీసుకోవచ్చునా ?

శ్రీ జె. వెంగళరావు. — స్టేటు మినిస్టరు హెడ్ క్వార్టర్సులో ఉన్నప్పుడు ఆయన శాల్యూట్ తీసుకోవచ్చు నేను బ్రొసీజరు స్టడీ చేశాను. మంత్రిగారు చేసినది కరెక్టు థింగ్

శ్రీ ఎ. శ్రీరాములు :— ఇక్కడ గవర్నరు ఎందుకు తీసుకుంటున్నారు. ఆయన ముఖ్యమంత్రిగారికంటె ఎక్కువ ముఖ్యులా ?

శ్రీ జె వెంగళరావు:—గవర్నరు జనవరి 26వ తేదీన శాల్యూట్ తీసుకుంటారు. ముఖ్యమంత్రి ఆగస్టు 15వ తేదీనాడు తీసుకోవాలి. గవర్నరు లేకపోతే సెక్రస్ట్ మ్యాన్ ఈజ్ ది చీఫ్ మినిస్టరు, డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో కలెక్టరు తీసుకోవాలి.

శ్రీమతి జె ఈశ్వరీబాయి — కలెక్టరు ఉన్న తరువాత ఆయనను కాదని మినిస్టరు ఎందుకు తీసుకున్నారు ?

శ్రీ జె వెంగళరావు — కావాలంటే బ్రొసీజరు చూపిస్తాను. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో కలెక్టరు శాల్యూట్ తీసుకోవాలి

1.30 p.m మంత్రులు జిల్లా కేంద్రములో వున్నపుడు మంత్రులే శాల్యూట్ తీసుకోవాలి. కలెక్టర్ కాదు ఇది వున్న బ్రొసీజరు. కావాలంటే అదంతా ప్లేస్ చేస్తాను నేను స్టడీ చేశాను. సీక్రెసీ ఏమీ లేదు

శ్రీ ఎ. శ్రీరాములు —టేబుల్ మీద పెట్టండి

శ్రీ జె. వెంగళరావు :—తప్పకుండా పెడతాను. అడిషనల్ అసెస్‌మెంటు కమర్షియల్ క్రాప్స్‌కి సంబంధించి ఇస్యూ చేసిన ఆర్డినెన్సుల మీద మాట్లాడినారు సాధ్యమైనంతవరకు రైతులకు యిబ్బంది లేకుండా చేయాలనేదే వారి కోరిక హఠాత్తుగా ఆర్డినెన్సులు తీసుకువచ్చారు అన్నారు కలెక్షను అకౌంట్స్ తయారు చేయడానికి వీలుగా వుంటుందనే ఉద్దేశ్యముతో ఆర్డినెన్సులు యిస్యూ చేశాము. టాక్సేషన్ విషయములో శ్రీకృష్ణగారు, యితర స్నేహితులు మాట్లాడినారు. అగ్రికల్చరల్ సెక్టారు మీద ఇన్వెస్టిమెంటు ఎక్కువగా పెట్టాము అగ్రికల్చరల్ సెక్టారు మీద టాక్స్ తక్కువగా పడినది టాక్స్ ఎక్కువగా వేయాలని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయము. రాజ్ కమిషన్ రికమెండేషన్స్ గురించి శ్రీకృష్ణగారు, యితర స్నేహితులు చెప్పారు. అగ్రికల్చరల్ ఇన్‌కమ్ టాక్స్ వేయాలని వారు సలహా యిచ్చారు కొన్ని రాష్ట్రాలు వేసినవి కాని నేను వేయదలచుకొనలేదు చదువురాని రైతులు వున్నారు. చదువు వచ్చిన రైతులు వున్నారు వారిని అకౌంట్స్ పట్టుకొని ఆఫీసుల చుట్టూ త్రిప్పి బాధ పెట్టడము వారికు యిష్టము లేక వేయను అని చెప్పాను. 1000 రూపాయల ఆదాయము వుంటే 5000 రూపాయలు వచ్చినదని నోటీసు యిస్తారు. రైతులు ప్రూవ్ చేసుకొనే అవకాశము లేదు. ఒక సంవత్సరం పంట పండుతుంది ఒక

సంవత్సరం వారు అనుకొన్న పంట రాదు దానితో సరిగా ఇన్‌కమ్ అసెస్ చేసే అవకాశము వుండదు రైతులు యిబ్బంది పడతారు. అందువల్ల దానిని అంగీకరించలేదని మనవిచేస్తున్నాను

(శ్రీ పి. జనార్ధనరెడ్డి .—5 ఎకరాల లోపు వారిపైన పన్నులు వేయ కూడదని వారి పార్టీ అభిప్రాయము వుంది కదా?

(శ్రీ జె వెంగళరావు —పెద్దవారు ఎవ్వరూ వుండరు అందరిని సమానము చేయబోతున్నాము కదా.

(శ్రీ బి. యెల్లారెడ్డి (ఆందు ర్తి) —అందరూ సమానముగా వుంటారా?

(శ్రీ జె వెంగళరావు —పెద్దవారి నుంచి తీసుకొని చిన్నవారికి పంచి పెడుతున్నాము ఇప్పుడు కూడ లాండ్ రెవెన్యూని పెంచలేదు వాటర్ రేటే పెంచాము. ఎలక్ట్రిసిటీకి సంబంధించి గుడిసెలో వున్నవాడు ఒక బల్బు పెట్టుకొని వాడుకొన్న దానికి వాడు కడతాడు పెద్ద బంగళాలో వుండి 100 వాట్స్ బల్బులు పెట్టుకొంటే దానిని బట్టి వారు కట్టవలసి వుంటుంది. ఇక్కడమేము వాటర్ రేట్ పెంచాం ఇదివరకటి బిల్లులో అన్ని భూములపైన 50 శాతం పెంచాలని పెట్టాం అస్యూర్డు వాటర్ సప్లయి వున్నచోటనే విధించాలనే అభిప్రాయమును సెలక్ట్ కమిటీలో అన్నిపార్టీలవారు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది

(శ్రీ బి. యెల్లారెడ్డి —తెలంగాణాలో ఎప్పుడూ నీరురాదు.

(శ్రీ జె వెంగళరావు —అందువల్లనే ఇక్కడ వేయలేదు. 50 శాతం ఎక్కువ చేయాలని వుంటే ఇప్పుడు అస్యూర్డు వాటర్ సప్లయి వున్నవాటిపైనే సెంటుపర్సెంటు ఎక్కువ చేయడము జరుగుతున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పైన 800 కోట్లవరకు ఖర్చుపెట్టాము. ఎకరము 200 రూపాయాలు వుండేది 10 వేల రూపాయలు అయినది. పంటబాగా పండుతున్నప్పుడు 15 రూపాయలు యిస్తూవుంటే ఇప్పుడు 30 రూపాయలు యివ్వాలని అన్నాము

(శ్రీ ఎ. శ్రీరాములు —దానికోసము బెటర్‌మెంటు లెవీ వుంది.

(శ్రీ జె. వెంగళరావు —మైనూరు గవర్నమెంటు బెటర్‌మెంటు లెవీ 1500 రూపాయల వరకు విధించినది.

(శ్రీ ఎ శ్రీరాములు :—కొత్తగా ఏమీచేయనక్కరలేదు. వున్నవాటిక్కు లను అమలు జరపవచ్చును.

(శ్రీ జె. వెంగళరావు :—దానికి లీగల్ యాస్పెక్ట్సు వున్నాయి : ఇప్పుడు పెంచినది పావుబస్తాకూడా వుండదు. ఈ ఆర్డినెన్సులు జారీచేసిన తరువాత నేను అన్ని ప్రాంతాలకు వెళ్లాను. రైతులను కలిశాము ఈ టాక్స్ వేసినా యిబ్బంది లేదు. పండించుకొన్న పంటకు ధర బాగానేవున్నది. 15 రూపాయలు

అదనంగా ఇస్తాము మాకు ఫెర్టిలైజర్స్ యివ్వండీ అని రైతులుకోరారు. అసలైన రైతులు మాకు చెప్పారని మనవిచేస్తున్నాను.

శ్రీమతి కె ఈశ్వరీబాయి —బావుల క్రింద వున్న భూములపైన కూడ రెవెన్యూ అధికారులు పన్ను విధిస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు —ఎల్లారెడ్డిప్రాంతంలో కుంటల క్రింద వేయలేదు. ఎస్యూర్డు వాటర్ సప్లయివున్న వారిపైనే వేయడం జరుగుతున్నది

శ్రీ సి. వి కె. రావు :—ఉన్నవారిపైన వేయండి

శ్రీ జె. వెంగళరావు —ఇన్‌కం టాక్సు విధించడములో వున్న ఇబ్బంది తెలుసు ఈ రకమైన వనరులు పెంచుకొనకపోతే మనకు ప్రాజక్టులు పూర్తికావు. గవర్నమెంటు ఉద్యోగులకు డి ఎ. ఎక్కడనుంచి తీసుకువచ్చిఇవ్వాలి పన్నులు వేయవద్దు అంటారు అవన్ని ఎక్కడనుంచి తీసుకువచ్చి యివ్వాలి. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, ప్లాను గావ్ తీసివేయడానికి, డి ఎ బరువు నుంచి తప్పించుకోడానికి ఈ మార్గము తప్ప మరొకటి లేదు. గత సంవత్సరం ఏ సౌకర్యాలు యిచ్చామో ఈ సంవత్సరం కూడ వాటినే యిస్తున్నాము. మార్చి 81 లోపల శిస్తు బకాయీలు కట్టిన వారికి వడ్డి లేకుండా చేశాము. బ్రీచ్ ఇరిగేషనుకు సంబంధించి కోట్ల రూపాయలు పెనాల్టీలు తీసివేసాము కోఆపరేటివ్ సంబంధించి స్టాంపు డ్యూటీని తీసివేసి రైతులకు సౌకర్యము కలుగచేయడం జరిగింది మేము ఎంత చేసినా వారు కాదని అంటారు అనుకోండి.

శ్రీ సి. వి. కె. రావు —మంచి చేస్తే కాదని అనడము లేదు. చెడు చేసి మంచి క్రింద చిత్రస్తే కాదని అంటాము.

శ్రీ జె. వెంగళరావు :—బంజరు భూమి పంపిణీ విషయములో వంకా సత్యనారాయణగారు చెప్పారు. పని జరిగినపుడు కూడ జరగలేదని అంటే కొంత బాధగా వుంటుంది ఏ సంవత్సరంకన్న ఈ సంవత్సరం అన్ని జిల్లాలో మంచి పని జరిగింది. మిగతాది అంతా రెండు మాసాలలో పూర్తి అవుతుందని ఈ హౌస్ కి అస్యూరెన్స్ యిస్తున్నాను. ఈ సంవత్సరం జరిగినట్లు ఎప్పుడూ జరగ లేదు. బాగా కార్యక్రమము చేశాను 2 మాసాలలో పూర్తిచేయాలని కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాము.

శ్రీ ఎమ్ ఓంకార్ :—నా నియోజకవర్గము సంగతి చెబుతాను. కొత్త లావూనీ ఆసైన్‌మెంటు జరిగినదా ?

శ్రీ జె. వెంగళరావు :—హరిజనులకు ఇళ్ల స్థలాల విషయములో ఈ సంవత్సరం రు 1,60,00,000 లు ఖర్చు చేశాము. భూసంస్కరణలు అమలు వల్ల అదనముగా వచ్చిన భూమిని ఇళ్ళ స్థలాలకోసం కేటాయించి కొంత ఈ సమస్యని పరిష్కారం చేసుకొనడానికి అవకాశం వుంటుంది.

ఈ బలహీనవర్గాల యొక్క సంక్షేమంకోసం మన రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ సంవత్సరంలో అనేక కార్యక్రమాలు చేశాము. హరిజనుల కోసం, వెనుకబడిన తరగతులకోసం కార్పొరేషన్ పెట్టి, ఆ డబ్బును మార్జినల్ మనీగా వుంచి కమర్షియల్ బ్యాంకుల నుండి, సెంట్రల్ బ్యాంక్ నుండి తీసుకొని వారి అభివృద్ధికి తోడ్పడుతున్నాము జనవరి 19వ తేది సాంఘిక సంక్షేమ దినంగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రప్రభుత్వం .. 1-40 p. m

శ్రీ సి.వి.కె. రావు —సాంఘిక సంక్షేమ దినం అని మీరు చేసింది ఏమిటి? మీ పార్టీని పొగుడుకోవటానికి ఉపయోగించుకున్నారు స్థానిక మెంబర్స్‌ను పిలవకుండా చేశారు, ఉత్తరకుమార ప్రగల్భాలు చెప్పుకొన్నారు. కలెక్టరు ఆ విధంగా చేశారు

శ్రీ జె వెంగళరావు —పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేశాము. ఇంత బరువు వున్నప్పటికీ, ఆర్థికంగా ఇబ్బందులు వున్నప్పటికీ .....

శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి —వైజాగ్ స్టీల్ ప్లాంట్, విజయవాడ థర్మల్ స్టేషన్, రైల్వే వర్క్‌షాప్, నడికూడి కీలీనగర్ రైలు మార్గం ఇటువంటి ముఖ్యవిషయాలగురించి చెప్పండి

శ్రీ జె. వెంగళరావు :—అన్నివిషయాలు చెబుతాను. ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బంది పడటం, సమ్మె చేయడం మంచిది కాదని ప్రభుత్వం ఇబ్బందులలో వున్నప్పటికీ వారికి కరువుభత్యం ఇచ్చాము శ్రీరాములుగారు పొగుడుతూ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. నాకు విచారంగా వుంది.

Sri A. Sriramulu —Don't set the employees against the farmers. You have received Rs 200 crores grant from the Centre.

శ్రీ జె. వెంగళరావు —ఒక సంవత్సరంలోనే పోయింది.

శ్రీ ఎమ్. ఓంకార్ —ఆర్డినెన్సులు, కంపల్సరి డిపాజిట్స్ ఇవన్నీ....

శ్రీ జె. వెంగళరావు —మీ నరసింహారెడ్డిగారికి చెప్పండి, పార్లమెంటులో మాట్లాడతారు.

ఇక, గ్రామోద్యోగులవిషయం వుంది. వారిని కూడ త్వరలోనే తృప్తి పరుస్తాము. స్టీల్‌ప్లాంట్ విషయంలో ప్రభుత్వం మీద బాధ్యత వుంది. రాష్ట్ర ప్రజల అభిప్రాయాన్ని ప్రధానమంత్రికి చెప్పాము కేంద్ర స్టీల్‌మంత్రి ఇంద్రజిత్ యాదవ్‌గారు ఈ విషయంలో వెనుకంజవేయటం జరగదు. తప్పక ఈ కార్యక్రమం ముందుకు వస్తుంది అని వారు వాగ్దానం చేశారు. రిలీఫ్‌గా కూడా ఎస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. లాండ్ ఎక్విజిషన్‌కు సరిపోయే డబ్బు, రిహాబిలిటేషన్‌కు సరిపోయే డబ్బు కేంద్రప్రభుత్వం ఇస్తానని చెప్పింది. వాటర్ సప్లయి స్కీమును మనం పర్సేచేసి రెడీ పెట్టాలనుకున్నాము వచ్చేసంవత్సరం బడ్జెటులో సప్లిమెంటరీ ఎస్టిమేట్.....

శ్రీ పి సన్యాసిరావు —స్టాఫ్ వేశారు, వారికి జీతాలు లేవు.

శ్రీ జె వెంగళరావు —కేంద్రప్రభుత్వం ప్రాజెక్టు ఆఫీసును కూడా ఇక్కడకు షిఫ్ట్ చేస్తామని చెప్పారు ఇక . నిన్ననే రైల్వే జనరల్ మేనేజరుతో మాట్లాడాను. విజయవాడ టు మద్రాసు ఎలక్ట్రిఫికేషన్‌కు, విజయవాడ వర్క్ షాప్‌కు సరిపోయేడబ్బు బడ్జెటులో ఇచ్చారు నడికూడి బీబీనగర్, మాచెర్ల రైల్వేలైన్‌కు, తక్కువ ఇచ్చారు అది సరిపోదని చెప్పాను కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ఇంకా ఎక్కువ ఎలాట్ చేయించటానికి ప్రయత్నం చేస్తాను అని వారు చెప్పారు. ఎలక్ట్రిఫికేషనుకు సరిపోయే డబ్బు ఇవ్వడం జరిగింది. విజయవాడ థర్మల్ స్టేషన్‌కు గత సంవత్సరం కోటి రూపాయలు ఇచ్చారు మన బడ్జెటులో మనం కొంత ఖర్చుపెట్టాము

శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి —దానిని ఆపుచేయాలని కేంద్రం నుండి ఆదేశం వచ్చిందని, శ్రీ కైలంను...

శ్రీ జె. వెంగళరావు .—దానిని ఆపుచేయలేదు శ్రీ కైలంకు టాప్ ప్రెయారిటి వుంది. శ్రీ కైలం ఔట్ సైడ్ ది ప్లాన్ పోతుంది

శ్రీ పి. జనార్ధనరెడ్డి .—కరీంనగర్ రైల్వేలైన్.

శ్రీ జె. వెంగళరావు .—కరీంనగర్ రైల్వేలైన్ కాగితంమీద వుంది విజయవాడ థర్మల్ స్టేషన్‌ను ఆపు చేసే ప్రసక్తి లేదు

మునిసిపల్ ఎన్నికల గురించి ముఖ్యమంత్రి గారు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టరు గారు వాగ్దానాలు చేశారు కాని భయపడ్డారని చెప్పారు అది నిజంనది కాదు టెక్నికల్ యిబ్బందులు, లీగల్ యిబ్బందులు రావడం వల్ల పోస్టుపోన్ చేయవలసి వచ్చింది. మార్చి లోపల ఎలక్టోరల్ రోల్ ఫైనలైజ్ ..

శ్రీ సి. వి. కె రావు —ఈ యిబ్బందులు ముందు మీకు తెలియవా? చేయకూడదనుకున్నారు చేయలేదు ఏవో చెప్పి ఎందుకు మభ్యపరుస్తారు?

శ్రీ జె వెంగళరావు —ఓటర్స్ లిస్టు ఫైనలైజ్ కాగానే మునిసిపల్ ఎన్నికలు పెట్టటానికి అభ్యంతరం లేదు

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి —కోపరేటివ్ ఎపెక్స్ బ్యాంకులకు పర్సన్స్ యిన్‌చార్జిని వేశారు డెమోక్రసిలో...

శ్రీ జె వెంగళరావు —దానికి ఎమెండ్‌మెంట్ తీసుకువస్తాము. తీసుకు వచ్చి ఎన్నికలు జరుపుతాము పంచాయతీరాజ్ సంస్థల విషయం గురించి బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో వచ్చింది అవసరమైతే ఏప్రెల్ నెలలో నాలుగైదు రోజులు కూర్చుని ఆ బిల్లు ప్రవేశపెట్టి జాయింట్ సెలక్టు కమిటి నుండి రాగానే బిల్ పాస్ చేసి ఎన్నికలు జరిపించాలనే ఉద్దేశ్యం వుంది

Sri C V K. Rao .—Sir it is beyond 1-30 p. m. If the time exceeds 1-30 p. m. it has to be stipulated up to what time you are exceeding.

Mr Speaker —It will take another half-an-hour.

శ్రీ జె వెంగళరావు .—తెలుగు అధికార భాషగా చేసి వచ్చే నెలలో ప్రపంచ తెలుగు మహాసభ జరపాలని అనుకున్నాము కలెక్షన్స్ బలవంతంగా చేస్తున్నారని చెప్పారు. దీనికి ఎక్కువ డబ్బు ఖర్చు కాదు. కొద్ది డబ్బు లోనే బాగా చేయాలని అనుకొన్నాము ప్రభుత్వం కొంత యిచ్చినా కొంత విరాళాలు వుంటున్నాయి అఫిషియల్స్ బలవంతంగా టిక్కెట్లు అమ్ముతుంటే, ఎక్కడైనా ప్రెషర్ తీసుకువస్తే తొలగించటానికి అభ్యంతరం లేదు ఒవేసి గారు తెలుగుకు ప్రాముఖ్యం యిస్తున్నారు, అధికార భాషగా పెట్టారు. ఉర్దూ భాష ఏమిటి అని అడిగారు ఎక్కడయినా ఉర్దూ మాట్లాడే ప్రాంతాలు వున్నవో అక్కడ ఉర్దూకు ప్రాధాన్యత యిస్తున్నాము ప్రభుత్వం తప్పకుండా ప్రొడక్షన్ యిస్తుందని మనవి చేస్తున్నాము

سری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) ۔ تحفظ کیا جائیگا — اردو کیلئے کوئی واضح بات سامنے آئے ۔ تلگو تو سرکاری زبان ہو گئی ۔ اردو کیلئے کیا ہوگا—

శ్రీ జె. వెంగళరావు .—ఇదివరకు యిస్తున్న ప్రాధాన్యత యిస్తున్నాము. తగ్గటం లేదు

سری سلطان صلاح الدین اویسی ۔ آپ اردو کیلئے بورڈ بنایئے —

శ్రీ జె. వెంగళరావు :—మీరు చెప్పిన విషయాలు ఆలోచిస్తాము.

భాస్కరరావు గారు విజయవాడ హాస్పిటల్ గురించి చెప్పారు కృష్ణా జిల్లా మెంబర్స్ వచ్చారు. స్వర్గీయ కాకాని వెంకటరత్నంగారి పేరుతో హాస్పిటల్ కడితే బాగుంటుందని చెప్పారు వేను వారితో చెప్పాను పబ్లిక్ కంట్రిబ్యూషన్ 25 లక్షలు వసూలు చేస్తే ప్రభుత్వం తప్పక ఆ కార్యక్రమం చేస్తుంది అని, కమిటి ఫారమ్ అయింది. వారు 25 లక్షలు విశాఖం వసూలు చేస్తే ప్రభుత్వం తప్పక ఆ కార్యక్రమం చేస్తుందని వాగ్దానం చేస్తున్నాను

రామచంద్రారెడ్డి గారు సి పి. యం వారు నెల్లూరు జిల్లాలో గ్రామాలలో అరాచక పరిస్థితులు తీసుకువస్తున్నారని చెప్పారు వారు ..

శ్రీ ఎం. ఓంకార్ :—అరాచకాలు చేసే వారు కాంగ్రెసు వారు ఎక్కడయినా అరాచకానికి పోలీసులు, కాంగ్రెసు వారు మూల పురుషులు

శ్రీ జె వెంగళరావు —ఆ విషయం ప్రభుత్వానికి తెలుసు, సి పి యం. వారు కాని, కాంగ్రెసువారు కాని ఎవరు అరాచకం చేసినా తప్పకుండా వారిపై ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ఓంకార్ —కాంగ్రెసు వారు ఎన్ని దోపిడీలు చేసినా, ఎన్ని హత్యలు చేసినా. ఎన్ని గృహదహనాలు చేసినా చర్య తీసుకోరు ప్రచారం మంది మీద చేస్తారు.

(శ్రీ జె. వెంగళరావు :—వంకా సత్యనారాయణ గారు బెల్లం విషయం చెప్పారు రైతుల పేరుతో వ్యాపారులు వ్యాపారం చేసి ప్రభుత్వానికి చెల్లించ వలసినది ఎగగొట్టుతున్నారు అని చెప్పారు అత్తిలిలో, వెనుగొండలో వున్న రైతు చండీఘర్ కు ఎగుమతి చేస్తుంటే ఎట్లా అరికట్టాలి ? ఇవి అన్నీ ఆలోచిస్తు న్నాము. ఫైనాన్స్ మినిస్టరు గారు ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన వారిని పిలిచి ఆలోచిస్తారు గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఇంకా బడ్జెట్ వుంది, డిమాండ్స్ వున్నాయి గౌరవసభ్యులు చెప్పిన విషయాలన్నీ గమనించి ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా పని చేయిస్తామని, లోపాలు వుంటే సరిచేసి ప్రజలకు యిబ్బంది లేకుండా చేస్తామని చెబుతున్నాను ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం, అభిమానం వుంచని చెప్పటానికి గత మూడు బై ఎలక్షన్స్‌లో కాంగ్రెసు గెలవటమేనని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్)·—అధ్యక్ష్యా, (శ్రీ శైలం ప్రాజక్టు క్రింద
1-50 p. m. మునిగిపోయే భూముల విషయములో చెప్పాను. మార్కెట్టువ్యాల్యూ ప్రకారము రేట్సు యిస్తామన్నారు యిప్పుడు నాలుగవ భాగం నిర్ణయం చేసి పంపించారు. దానివల్ల నష్టం అవుతుంది

(శ్రీ జె. వెంగళరావు·—ఆ విషయము నోటు చేసుకున్నాము, రెవిన్యూ మినిస్టరు గారు రీహాబిలిటేషన్ కమిటీ మీటింగు పిలుస్తారు, మిమ్ములనుకూడ పిలుస్తారు, ఆ కమిటీలో మాట్లాడుకోవచ్చు.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—అధ్యక్షా, రైతులమీద పన్నులు వేసి ఎస్ జి ఓ. లకు యిచ్చామంటున్నారు, ఎడిషనల్ టాక్సేషన్ మెజర్స్‌లో యిది సరైన పాలసీ కాదు రెండవది, క్లస్టరు స్కీమ్సు అని చెప్పారు, మాజిల్లాలో రెండు తీసుకుంటే గత 12 నెలల్లో ఒకటికూడా కాలేదు. This is the development we have been making for the last one year in the field of power,

(శ్రీ జె. వెంగళరావు:—క్లియరుగా చెప్పాను, సెంట్రల్ ఎసిస్టెన్స్ దొరకలేదు, కాబట్టి మన రిసోర్సెస్ రేజ్ చేసుకోకపోతే కార్యక్రమాలు పూర్తి కావు. పవరు ప్రాజక్టులు కావాలి, మిగతా ఎన్నో చేయవలసి వున్నవి. మన మీద బరువు వుంది. సెంట్రల్ గవర్నమెంటు డి.ఎ. యిస్తూ ఉంటే మన వుద్యోగస్తులలో అసంతృప్తి ఉండకుండా మన ప్రభుత్వం చేస్తున్నది. రెండవది క్లస్టరు స్కీమ్సు విషయం చెప్పారు. ఇంత కాలము రామెటీరియల్ దొరకడంలో యిబ్బంది వుండినది. ఇప్పుడు కొంతవస్తున్నది. రేపు డిమాండు వచ్చినప్పుడు పవరు మినిస్టరుగారు క్లియరుగా చెబుతారు

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—గత సంవత్సరము ప్రజలపైన 40 కోట్లు వరకు పన్నులు వేశాము, దాని వల్ల ప్లానుకు ఔటులే ఏ విధంగా పెరుగుతుంది, ఏవిధంగా వుపయోగపడుతుంది? Let the Chief Minister throw some light on the topic.

(శ్రీ జె. వెంగళరావు:—మన ప్లాన్ బౌటులే పెరగకపోవటం ఏమిటి? ఒక సంవత్సరములో రు. 90- కోట్లనుండి 128 కోట్లవరకు వచ్చింది. వచ్చే సంవత్సరము రు 177 కోట్ల వరకు అవుతుంది సెంట్రల్ ఎసిస్టెన్స్ దొరకడం లేదు. మన స్వంత రీసోర్సెస్ పెంచుకుంటున్నాం.

Sri Syed Hasan .—In regard to Ceiling on Agricultural Holdings Act, whether the Government is getting any amendment or not?

(శ్రీ జె. వెంగళరావు .—నేను హసన్‌గారికి చెబుతున్నాను, యాక్టులో అమెండుమెంటు తెచ్చే పరిస్థితి లేదు, అమెండుమెంటు తేవాలనే ఆలోచన లేదు చూస్తాము. హసన్ గారితో డిటేల్డ్‌గా డిస్కస్ చేస్తాను.

Sri Syed Hasan :—If not, what is the other remedy?

شری سلطان صلاح الدین اویسی - تحفظ کیا جائیگا -
اردو کیلئے کچھ واضح چیز آئے -
تلگو تو سرکاری زبان ہوگئی - اردو کیلئے کیا ہوگا -

(శ్రీ జె. వెంగళరావు —అది కూడా నోట్ డౌన్ చేసుకున్నాను, చూస్తాను

(శ్రీ పి సన్యాసిరావు :—స్టీలు ప్లాంటు విషయములో పని ఎప్పుడు ప్రారంభం అవుతుందో చెప్పలేదు. తొందరగా పని ప్రారంభిస్తారా?

(శ్రీ జె. వెంగళరావు :—దాని గురించి నేను సన్యాసిరావు గారికన్నా ఎక్కువ ఆదుర్దాగా వున్నాను. రాష్ట్ర ప్రజల యొక్క అభిమతాన్ని ప్రధాన మంత్రిగారికి స్టీలు మినిస్టరుగారికి తెలపడం అయింది. ఎంత తొందరగా చేయాలో అంత తొందరగా చేస్తున్నాము.

(శ్రీ పి. సన్యాసిరావు:—ఎంత డబ్బు సాంక్షన్ చేశారు?

(శ్రీ జె. వెంగళరావు .—వచ్చే సంవత్సరం కొరకు ఫైనలైజ్ కాలేదు. యీ సంవత్సరం రెండు కోట్ల వరకు చేయడం అయింది

(శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి :—నోమకీల ప్రాజక్టు గురించి చెప్పలేదు.

(శ్రీ జె. వెంగళరావు .—నేను చెప్పాను, రామచంద్రారెడ్డిగారు అప్పుడు లేరనుకుంటాను

(శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—నడికూడి—బీబినగరు రైలుకు శంఖుస్థాపన ఇందిరా గాంధీగారు చేసి సంవత్సరము అయింది. పని ప్రారంభంకాలేదు, యీ సంవత్సరము పని ప్రారంభిస్తారా? ఈ సంవత్సరము బడ్జెటులో ఏమైనా కేటాయించారా?

(శ్రీ జె వెంగళరావు :—ఈ సంవత్సరము బడ్జెటులో కేటాయించారు. సరిపోదు మరికా ఎక్కువ యివ్వాలని చెప్పడం జరిగింది.

కుమారి యం కమల (నర్సాపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నాగార్జున సాగరు విషయములో అన్ని విషయాలు క్లుప్తంగా చెప్పారు. ఇంతకు ముందు నాగార్జునసాగరు ప్రాజక్టు క్రింద నల్లగొండకు హైలెవల్ కానల్ యిచ్చేది వుండినది. దాని గురించి వారు చెప్పలేదు. అది వస్తే మా నల్లగొండ జిల్లాలో రెండు లక్షల హెక్టార్స్ సాగు అవుతుంది దాని గురించి చెప్పాలి

(శ్రీ) జె. వెంగళరావు :—డిస్కషన్‌లో ఆ మాట ఎవరు రైజ్ చేయలేదు అసలు అది పూర్తి చేయడానికే డబ్బు లేదు. అది పూర్తి అయితే దీని గురించి తరువాత ఆలోచించవచ్చు.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, కాకినాడలో పోర్టు వస్తేనే గాని ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ రాదు అంటున్నారు, కేంద్రాన్ని మీరు అడిగితే యివ్వలేదు అంటున్నారు, అది కేవలం మైనరు పోర్టు మీరే చేసుకోండి అని చెప్పినట్లు తెలుస్తున్నది. ఫేజ్డ్ ప్రోగ్రాం ప్రకారముగా దానిని మీరు ఎందుకు చేయకూడదు? You need not give Rs. 10 crores in one year. You can give it in a phased programme.

(శ్రీ) జె. వెంగళరావు :—మనము కేంద్ర ప్రభుత్వము మీద వత్తిడి తెచ్చి చేయించాలని చూస్తున్నాము. మనము మొత్తం యిస్తామంటే వారు యివ్వరు. సెంట్రల్ సెక్టరులో చేయాలని అయిదవ ప్లానులో యింక్లూడ్ చేయడం అయింది. మనము బాధ్యత తీసుకుంటామనే సంగతి-ఆ మాట యిప్పుడు నన్ను ఎక్కడ చెప్పమంటారు?

(శ్రీ) అనంత వెంకట రెడ్డి :—లెవీ విషయంలో ప్రభుత్వంతో సహకరించవలసిందే. సర్కారు జిల్లాలు బాగా డెవలప్ అయినవి, రాయలసీమ డెవలప్ కాలేదు. సన్నకారు రైతులకు యీ లెవీని సడలింపు చేయడానికి ప్రయత్నం చేస్తారా? పెద్ద భూస్వాముల మీద యీ లెవీ పడితే పర్వాలేదు, మంత్రులు పర్యటనకు వచ్చినప్పుడు యీ పెద్ద భూస్వాములు వారితో కలసి ఏవో నిందలు ఆఫీసర్ల మీద వేయడం, దానితో యీ ఆఫీసర్లు ఆ భూస్వాముల జోలికి పోకుండా సన్నకారు రైతులను బాధపెట్టడం జరుగుతున్నది. దాని విషయం ఆలోచించాలి.

(శ్రీ) జె. వెంగళరావు :—లెవీ విషయములో కలక్టర్సుకు డిస్క్రిషన్ యివ్వడం జరిగింది. ఎస్యూర్డ్ వాటరు సప్లయివున్న అనంతపురము హెచ్.ఎల్.సి. క్రింద బాగా పడుతుంది. పెద్ద రైతులమీద ఎక్కువ పడుతుంది. చిన్న రైతుల గురించి ఆలోచించవచ్చు

(శ్రీ) వి బి. తిరుమలయ్య (వికారాబాద్) :—హరిజనులకు యిండ్లు యిస్తామని చెప్పి రెండుమూడు సంవత్సరాల క్రింద కట్టిన యిండ్లు రూఫ్ లెవల్ వరకు వచ్చినవి కూలిపోయే పరిస్థితిలో వున్నవి. వాటిగురించి చెప్పాలి. రెండవది. పంటలు ఎక్కువగా పండించాలి అంటున్నారు, జంగ్లాత్ భూములు వున్నవి, చెట్లు చేమలు లేవు, సున్నపురాళ్లు పెట్టుకొని హద్దు బందు చేసుకొని రైతులు

12 ఏండ్ల నుండి కాస్త్ చేస్తూవుంటేకూడా తహసిల్దారు పట్టాలు యివ్వడంలేదు, హైదరాబాదు తాలూకాకు ఆరు నెలల నుండి తహసిల్దారులేదు, దయచేసి ఎవరి నైనా మంచి కలక్టరును వేసి హరిజనులకు భూముల పట్టాలు యిప్పించేట్లు చేస్తే బాగుంటుంది

(శ్రీ) జె వెంగళరావు —రిజర్వు ఫారెస్ట్ భూములు చేసుకుంటే యివ్వడానికి లేదు. మిగతా ఒంజరు భూములువుంటే యివ్వవచ్చు.

(శ్రీ) వి. బి. తిరుమలయ్య :—అక్కడ కట్టెకూడా లేదు. చెట్టుకూడా లేదు

(శ్రీ) జె. దామోదరరావు (బుగ్గారం) :—ధాన్యం ప్రాక్యురుమెంటు రేటు పెంచుతారా ? 2.00 p. m.

(శ్రీ) జె. వెంగళరావు :—పెంచితే ఇంకా ధర పెరుగుతుంది.

(శ్రీ) వి. వాగేశ్వరరావు —ఇంకా వాణిజ్య పంటలు చేతికిరాలేదు. ఋణాలు వసూలుచేయడం మార్చి వరకూ వాయిదా వేస్తారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—31 మార్చికి కట్టవచ్చు.

(శ్రీ) బి. బసప్ప —అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా ఉన్నాయి. కిస్తు మాఫీచేసి ఋణాలు వాయిదా వేస్తారా ?

(శ్రీ) జె వెంగళరావు :—కలక్టరుగారిని రిపోర్టు పంపమన్నాము.

(శ్రీ) కుడిపూడి ప్రభాకరరావు :—కాకినాడ పోర్టు విషయంలో అయిదవ ప్రణాళికలో ఇంక్లూడు చేశామన్నారు మా యం. పీ. సంజీవరావుగారు కేంద్ర ప్రభుత్వం శాధ్యత తీసుకోవడంలేదు ఇది రాష్ట్ర సబ్జక్టు అని అంటున్నట్లుగా అన్నారు. తమరు క్లారిపై చేయాలి. We are in dilema. In case the Government of India is not going to give anything for us, are you going to give anything ?

(శ్రీ) జె. వెంగళరావు :—అప్పటి పరిస్థితులనుబట్టి చూద్దాము నిజంగా అది వస్తే అప్పుడు చూడవచ్చు.

(శ్రీ) పి. సోమశేఖర్ (హిందూపురం) :—అనంతపూరు జిల్లా వెనుకబడి ఉంది. హిందూపూరు షుగర్ ఫ్యాక్టరి గురించి చెప్పలేదు.

(శ్రీ) జె. వెంగళరావు :— ఆగ్రో ఇండస్ట్రీవ్ వారు చేయాలి.

Sri A. Sreeramulu :—It is absolutely unfair and unwise on the part of any civilized Government that a particular tax is imposed to give D A. to employees.

(శ్రీ) జె. వెంగళరావు :—ఆమాట నేను అనలేదు. యీ బరువు మోయడానికి ఇది అవసరమన్నాను. ఆమాట నేను అనలేదు.

(శ్రీ వంకా సత్యనారాయణ :—మంత్రిగారు డబ్బులేదంటున్నారు. కొత్త లై సెన్సులు ఇవ్వడంలేదు. ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరిస్ జాతీయంచేస్తే పదికోట్ల రూపాయలు వస్తుంది ప్రభుత్వమునకు ఆదాయం. ఎందుకు డబ్బులేదంటారు. తీర్మానం పెట్టి ఇక్కడ ప్రయివేటు ఫ్యాక్టరిస్ ఎందుకు జాతీయంచేయరు ?

(శ్రీ జె. వెంగళరావు :—జవాబు చెప్పానుకదా.

Sri Vanka Satyanarayana :—It is a question of Assembly prestige. Resolution was also passed to recommend to the Central Government.

(శ్రీ జె. వెంగళరావు :—కేంద్ర ప్రభుత్వము రికమెండుచేస్తే తీర్మానం చేస్తామన్నాను

Sri C.V.K. Rao :—Now is the Government going to impose new taxes in this Session on the people? In that case, I am opposing. Is he going to assure that new taxes are not imposed.

(శ్రీ జె. వెంగళరావు:—ఇప్పుడు వేసినవి కాకుండా కొత్తవాటి ప్రసక్తి లేదు ఇప్పుడు వేసినవి మా దగ్గర ఉన్నాయి.

Mr. Speaker:—The question is:

Add the following at the end—

But regret that there is no mention in the Address about the alarming increase in unemployment and the consequential unrest among the educated youth.

The amendment was negatived.

Mr. Speaker:—The question is

Add the following at the end—

But regret that there is no mention in the address about the injustice done to the State in regard to allocation of Krishna waters in the award of the Tribunal

The Amendment was negatived.

Mr Speaper—The question is:

Add the following at the end—

But regret that there is no mention about holding the price line and supply of essential commodities at fair prices.

The Amendment was negatived.

Mr Speaker:—The question is:

Add the following at the end—

But regret that there is an unnecessary reference to Law and Order followed by a threat of force.

The amendment was negatived.

Sri Syed Hasan —If the Government assures I will withdraw all my amendments (Nos 5 to 10)

Mr Speaker —the Amendments were, by the leave of the House with drawn

(Pause)

Mr Speaker —The question is

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature on 27-1-1975 "

The motion was adopted

ANNOUNCEMENT

re Time for receipt of amendmens to A P Land Revenue(Additional Wet Assessment Bill, 1974

Mr Speaker —I have to announce to the House that amendments to the Andhra Pradesh Land Revenue (Additional Wet Assessment) Bill, 1974, as reported by the select Committee, will be received upto 1 P M on 4-2-1975

Mr Speaker —Now the House stands adjourned to meet at 8-30 A, M on 4-2-1975

(The House then adjourned to meet again at 8 30 A M on Tuesday, the 4th February 1975)